# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 11.03.2025 | 24 క్యారెట్లు 87,215.00 | కిలో వెండి 1,07,656.00 | 32 °C | సంపుటి:3 సంచిక:140

www.vishalabharati.com


## ఇక ప్రతిపక్షాల ఆటలు చెల్లవు..

- నాకు ఎమ్మెల్సీ.. ఉద్యమకారులకు దక్కిన గౌరవం
- సీఎం రేవంత్ దృఢసంకల్పంతో పనిచేస్తున్నారు
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి, సినీ నటి విజయశాంతి



విశాలభారతి, స్టేట్‌బ్యూరో: రాష్ట్రప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్న ప్రతిపక్షాల ఆటలు ఇక చెల్లవని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి విజయశాంతి అన్నారు. భారాస సర్కారు రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టినా.. వాటిని సరిదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్త శుద్ధితో, దృఢసంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లతో కలిసి ఆమె అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద మీడియాతో మాట్లాడారు. 'ఎమ్మెల్సీగా నాకు అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు. ఇది తెలంగాణ ఉద్యమకారులకు


..మిగతా 2 లో



# ప్రణయ్ హత్య కేసులో.. హంతకుడికి ఉరి

"తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన, నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో జరిగిన పెరుమాళ్ల ప్రణయ్‌కుమార్ పరువు హత్య కేసులో ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవితఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం, రెండో అదనపు సెషన్స్ జిల్లా కోర్టు సోమవారం సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ1) 2020లో ఆత్మహత్య చేసుకోగా.. ఏ2 సుభాష్ శర్మకు మరణ శిక్ష, మిగతా ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ.. జడ్జి రోజారమణి తీర్పునిచ్చారు.

- మరో ఆరుగురికి జీవిత ఖైదు
- నరికి చంపిన సుభాష్‌శర్మకు ఉరి ఖరారు
- అమృత బాబాయి శ్రవణ్‌కుమార్ సహా ఆరుగురికి యావజ్జీవ కారాగారం
- సంచలన తీర్పు వెలువరించిన నల్లగొండ అదనపు జిల్లా కోర్టు
- శిక్ష తగ్గించాలని నిందితుల వేడుకోలు
- 2020లో అమృత తండ్రి, ప్రధాన నిందితుడు మారుతీరావు ఆత్మహత్య
- కేసును సవాల్‌గా తీసుకున్న అప్పటి ఎస్పీ రంగనాథ్.. ఏడేళ్ల విచారణ
- ఈ తీర్పు కులోన్మాదులకు చెంపపెట్టు
- ప్రణయ్ తండ్రి పెరుమాళ్ల బాలస్వామి



విశాలభారతి, స్టేట్ బ్యూరో: కేసు వివరాల్లోకి వెళ్తే.. మిర్యాలగూడకు చెందిన తిరునగరు మారుతీరావు కుమార్తె అమృతవర్షిణి, పెరుమాళ్ల ప్రణయ్ తొమ్మిదో తరగతి నుంచి కలిసి చదువుకున్నారు. ఆ స్నేహం ప్రేమగా మారింది. కులాలు వేరుకావడంతో పెద్దలు తమ ప్రేమను అంగీకరించరని గ్రహించి.. వారిద్దరూ 2018 జనవరి 31న హైదరాబాద్ ఆర్యసమాజ్‌లో పెళ్లి చేసుకున్నారు. తన కూతురు అమృత ఒక ఎస్సీ(మాల)ను వివాహం చేసుకోవడాన్ని జీర్ణించుకోలేని మారుతీరావు (ఆర్యవైశ్య సామాజికవర్గం) ఆ పెళ్లిని పెటాకులు చేసేందుకు ప్రయత్నించారు. ఓ దశలో తన కుమార్తెను వదిలేస్తే.. రూ.1.50 కోట్లు ఇస్తానంటూ ప్రణయ్ తల్లిదండ్రులను మభ్యపెట్టారు. అయితే తమకు మారుతీరావు, ఆయన సోదరుడు శ్రవణ్‌కుమార్ నుంచి ముప్పు పొంచి ఉందంటూ ప్రణయ్‌అమృత పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పలుమార్లు మారుతీరావుకు కౌన్సెలింగ్ ఇచ్చి, ఆయనలో మార్పు తీసుకొచ్చారు. అంతా ప్రశాంతంగా ఉందని భావిస్తున్న సమయంలో.. ప్రణయ్‌అమృత పెళ్లి విందు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీన్ని జీర్ణించుకోలేని మారుతీరావు.. కులోన్మాదం, ప్రతీకారంతో రగిలిపోయారు. ప్రణయ్‌ని హత్య చేయించాలని నిర్ణయించుకుని, మిర్యాలగూడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీంకు రూ.కోటి సుపారీ ఇచ్చాడు. దాంతో కరీం.. హైదరాబాద్‌లోని మలక్‌పేటకు చెందిన అబ్దుల్‌బారీ, బిహార్‌లోని సమస్తిపూర్ జిల్లా జగత్‌సింగ్‌పూర్ గ్రామానికి చెందిన సుభాష్‌శర్మ, నల్లగొండ పట్టణానికి చెందిన అస్ఘర్‌అలీ (గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్‌పాండ్య హత్యకేసు నిందితుడు)లతో గ్యాంగ్ ఏర్పాటు చేశాడు. గర్భిణిగా ఉన్న అమృతను ప్రణయ్ 2018 సెప్టెంబరు 14న మిర్యాలగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి తీసుకెళ్లిన సమయంలో.. సుభాష్ శర్మ అతడిని కత్తితో పొడిచి, చంపాడు. ఈ ఘటనను చూసిన అమృత, ప్రణయ్ తల్లి ప్రేమలత పెద్దపెట్టున కేకలు వేస్తూ.. మూర్ఛపోయారు. ప్రణయ్ తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ

..మిగతా 2 లో



## ఎమ్మెల్సీల ఎన్నిక ఏకగ్రీవమే



- ఐదు ఎమ్మెల్సీ సీట్లకు ఐదుగురు
- ఈ నెల 20న ప్రకటించనున్న ఈసీ
- కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థుల నామినేషన్ల కు హాజరైన సీఎం, మంత్రులు
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్ నామినేషన్
- నామినేషన్లు వేసిన ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఎమ్మెల్యే కోటా పరిధిలోని ఐదు ఎమ్మెల్సీ సీట్లకు కాంగ్రెస్ తరపున ముగ్గురు, సీపీఐ, బీఆర్ఎస్ తరపున ఒక్కొక్కరు నామినేషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి ఐదు సీట్లకుగాను నాలుగింటిలో పోటీ చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్.. అందులో ఒకటి మిత్రపక్షం సీపీఐకి కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ తరపున అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, విజయశాంతి, సీపీఐ తరపున

..మిగతా 3 లో



## టీడీఆర్ స్కామ్‌కు సీఎం రేవంత్ భారీ కుట్ర

- సీఎం వద్ద ఉండే రియల్ ఎస్టేట్ బ్రోకర్ల నిర్వాకం
- హైదరాబాద్‌లో టీడీఆర్ పరిధి భూములను వాళ్లు విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నరు
- భూముల ధరలను పెంచుకొని వేలాది కోట్లు కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కుట్ర
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్
- అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వస్తారని వెల్లడి

2 లో

## కేంద్ర నిధులపై చర్చకు సిద్ధమా..?

### రాష్ట్రం నుంచి కేంద్రానికి ఎంత వెళ్లిందో.. ఎంత వచ్చిందో లెక్క తీద్దాం



- చెల్లించిన పన్నుల కంటే ఎక్కువ నిధులిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తా..
- రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీకి వెళతా
- నిధులు ఇవ్వకుంటే ఢిల్లీలో ధర్నా చేయడానికి రెడీ
- గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు
- జీతభత్యాలు తీసుకుంటూ పనిచేయనిది కేసీఆర్ ఒక్కరే
- రైతు బాధపడుతుంటే పైశాచికానందం పొందుతారా?
- గత నోటిఫికేషన్లకు వర్గీకరణ రిజర్వేషన్ వర్తించదు
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

*"తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2 నుంచి ఇప్పటివరకు కేంద్రానికి చెల్లించిన పన్నులు ఎన్ని? అందులో కేంద్రం తిరిగి తెలంగాణకు ఇచ్చింది ఎంత? ఏ రూపంలో ఇచ్చిన నిధులైనా.. లెక్కల ప్రాతిపదికన మాట్లాడుకుందాం. అన్నింటిపైనా చిత్తశుద్ధితో చర్చ చేద్దాం" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. చర్చకు తాను, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క కలిసి వస్తామని, తెలంగాణ చెల్లించిన పన్నుల కంటే కేంద్ర ప్రభుత్వం అదనంగా నిధులు ఇస్తే అక్కడికక్కడే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తామని అన్నారు. తెలంగాణకు కేంద్రం రూ.10 లక్షల కోట్ల నిధులు ఇచ్చిందంటూ కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సీఎం ఈ మేరకు స్పందించారు.*

విశాలభారతి, స్టేట్ బ్యూరో: సోమవారం సీఎల్పీ కార్యాలయంలోని ముఖ్యమంత్రి చాంబర్‌లో రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. రాష్ట్రాలు చెల్లించిన పన్నుల్లో 42 శాతం నిధులను తిరిగి రాష్ట్రాలకు ఇస్తున్నట్లు చెబుతున్నారని, కానీ.. తిరిగి ఇస్తున్నది కేవలం 30 శాతమేనని చెప్పారు. విద్యా సెస్సు 4 నుంచి 5 శాతం వసూలు చేస్తున్న కేంద్రం.. అందులో నుంచి ఒక్క రూపాయి కూడా రాష్ట్రానికి ఇవ్వడంలేదని తెలిపారు. వాస్తవాలు ప్రజలకు తెలియాల్సి ఉందని, దీనిపై చర్చించేందుకు కిషన్‌రెడ్డి రావాలని అన్నారు.

**కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు..**

రీజినల్ రింగ్ రోడ్డును తామే ఇచ్చామంటూ ప్రధాని మోదీ పరేడ్ గ్రౌండ్‌లో ప్రకటించారని, అలాంటప్పుడు ఈ ప్రాజెక్టుకు భూ సేకరణ జరగొద్దంటూ బీజేపీ ఎంపీలు ఈటల, కె.లక్ష్మణ్

..మిగతా 3 లో



రేపటి నుంచి

## అసెంబ్లీ సమావేశాలు

- సజావుగా సభా నిర్వహణకు సన్నాహాలు
- ఏర్పాట్లపై స్పీకర్, ఛైర్మన్, మంత్రి సమీక్ష
- అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు

..మిగతా 3లో

## గ్రూప్–1 ఫలితాలు విడుదల

- అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో వివరాలు
- 24 వరకు రీకౌంటింగ్‌కు అవకాశం
- ఆ తర్వాతే జనరల్ ర్యాంకుల జాబితా వెల్లడి




విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాష్ట్రంలో 563 గ్రూప్1 సర్వీసుల పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన ప్రాథమిక మార్కులను టీజీపీఎస్సీ వెల్లడించింది. అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో సబ్జెక్టుల వారీగా

..మిగతా 3 లో

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఎర

- సైబర్ నేరగాళ్ల వలలో నిరుద్యోగులు
- థాయ్ లాండ్ లో బందీగా మారిన యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం
- 540 మంది బందీలకు విముక్తి
- ప్రత్యేక విమానంలో భారత్‌కు రాక
- ఏపీ, తెలంగాణకు చెందిన పలువురికి విముక్తి



విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఉద్యోగాల కోసమని వెళ్లి థాయ్‌లాండ్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్ లో బందీలుగా మారి బలవంతంగా సైబర్

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
11.03.205
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఇక ప్రతిపక్షాల ఆటలు చెల్లవు..

తరువాయి భాగం

దక్కిన గౌరవం. కాంగ్రెస్‌లో మహిళలకు గౌరవం ఉంటుంది. నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కృషిచేశాను. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్.. 2014లోనే గెలిచి ఉంటే బాగుండేది. ఇప్పుడు అధికారంలో ఉన్నాం.. చిత్తశుద్ధితో పనిచేస్తా. ప్రతిపక్షం విమర్శలను మా ముఖ్యమంత్రి, మంత్రులు, కార్యకర్తలు సమర్థంగా తిప్పికొడుతున్నారు. ఒక ఆలోచన, ముందుచూపుతో ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పలు సంక్షేమ పథకాలను ప్రకటించింది. అన్నింటినీ నెరవేరుస్తుంది’ అని పేర్కొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఎర

తరువాయి భాగం

వెట్టిచాకిరికి గురవుతున్న వందలాది మంది భారతీయ యువతకు విముక్తి లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యంతో వీరందరినీ స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. మొత్తం 540 మంది బందీలను గుర్తించగా వీరిలో తెలంగాణ, ఏపీకి చెందిన 42 మందిని గుర్తించారు. వీరందరినీ 270 మంది చొప్పున రెండు విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలుత వీరిని థాయ్‌లాండ్‌లోని మై సోట్ పట్టణానికి తరలించిన అక్కడి అధికారులు అక్కడి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తరలిస్తున్నారు. ఈరోజు (సోమవారం) 270 మందితో కూడిన తొలి విమానం థాయ్‌లాండ్‌లోని మై సోట్ నుంచి ఢిల్లీకి బయల్దేరింది. మంగళవారం మరో 270 మందితో రెండో విమానం ఇండియాకు రానుంది. ప్రస్తుతం వీరంతా మయన్మార్‌లోని మేవాడీ జిల్లాలో ఆర్మీ పరిరక్షణలో ఉన్నారు. వీరందరినీ మంగళవారం ఉదయం మయన్మార్ ఆర్మీ ట్రక్కుల్లో తొలుత థాయ్‌లాండ్‌లోని మైసోట్‌కు, అక్కడ ప్రత్యేక ఆర్మీ విమానంలో ఇండియాకు తీసుకురానున్నారు.

వాస్తవానికి వీరంతా విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు వెళ్లి అక్కడ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు. థాయ్‌లాండ్ కేంద్రంగా వీరందరికీ ఉద్యోగాలిప్పిస్తామని స్థానిక ఏజెంట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు ఆయా యువతకు ఆశ చూపారు. వారికి ఉద్యోగాలు ఖరారయ్యాయని నమ్మబలికిన ఏజెంట్లు థాయ్‌లాండ్‌తోపాటు పొరుగున్న కంబోడియా, లావోస్, మయన్మార్‌లలో పలు సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో వీరిని విక్రయించారు. అక్కడికి వెళ్లాక వారితో బలవంతంగా ఆన్‌లైన్ నేరాలు చేయిస్తున్నారు. ఒకవేళ సైబర్ నేరాలు చేయకపోతే యువతీ, యువకులకు కరెంటు షాకులిచ్చి హింసిస్తారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువకుడు ఇలాగే కొలువు కోసం వెళ్లి బందీగా మారిన విషయం మీడియాలో వచ్చింది. వెంటనే స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వారిని రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. భారత విదేశాంగ శాఖకు స్వయంగా లేఖ రాశారు. మయన్మార్, థాయ్‌లాండ్ దౌత్యకార్యాలయాలను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో మయన్మార్ ప్రభుత్వం తన ఆర్మీని పంపి సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లలో బంధీలుగా ఉన్న భారతీయులను రక్షించింది. అనంతరం బండి సంజయ్ చొరవతో కేంద్రం వారందరినీ స్వదేశానికి రప్పిస్తుండటం గమనార్హం.

# ప్రణయ్ హత్య కేసులో..
# హంతకుడికి ఉరి





### 2020లో మారుతీరావు ఆత్మహత్య

మారుతీరావు 2020 మార్చి 7న హైదరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. తనకు మరణశిక్ష తప్పదని అర్థం చేసుకున్న మారుతీరావు.. తన భార్య గిరిజతో చివరిసారి ఫోన్‌లో మాట్లాడి.. గారెల్లో విషం కలుపుకొని తిని, బలవన్మరణానికి పాల్పడ్డారు. “గిరిజా.. నన్ను క్షమించు” అంటూ భార్యకు.. “అమృత.. అమ్మ వద్దకు వెళ్లమ్మా..” అంటూ తన కూతురికి రాసిన నోట్‌ను పోలీసులు గుర్తించారు.

తరువాయి భాగం

వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు. అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కుల వ్యతిరేక.. ప్రజా సంఘాల నేతలు ఈ హత్యను తీవ్రంగా ఖండించి, ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న అప్పటి నల్లగొండ జిల్లా ఎస్పీ (ప్రస్తుతం హైడ్రా కమిషనర్) ఏవీ రంగనాథ్ నాలుగు రోజుల్లో ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు. తొమ్మిది నెలల్లోనే 1,600 పేజీల చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించారు.

**ఒకరికి ఉరి.. ఆరుగురికి యావజ్జీవం**


ఎస్సీ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానంలో ప్రణయ్ హత్యకేసు విచారణ ఏడేళ్ల పాటు కొనసాగింది. మొత్తం 78 మంది సాక్షులు కోర్టుకు వాంగ్మూలమిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నరసింహ వాదనలను వినిపించారు. జడ్జి రోజారమణి సోమవారం 523 పేజీల తీర్పునిచ్చారు. ఏ1గా ఉన్న మారుతీరావు 2020లో ఆత్మహత్య చేసుకోగా.. ప్రణయ్‌ను హత్య చేసిన ఏ2 సుభాష్ శర్మకు మరణశిక్ష, రూ.15 వేల జరిమానా విధించారు. ఏ3 నుంచి ఏ8 వరకు ఉన్న మిగతా నిందితులు.. మహమ్మద్ అస్ఘర్‌అలీ, మహ్మద్ అబ్దుల్‌బారీ, మహమ్మద్ అబ్దుల్ కరీం, తిరునగరు శ్రవణ్‌కుమార్ (అమృత చిన్నాన్న), సముద్రాల శివ (మారుతీరావు డ్రైవర్), ఆటోడ్రైవర్ నిజాంలకు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు.. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు. తీర్పు అనంతరం సుభాష్‌శర్మను చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. అస్ఘర్‌అలీ ఇప్పటికే హరేన్‌పాండ్య హత్యకేసులో సబర్మతి జైలులో శిక్షను అనుభవిస్తున్నాడు. తీర్పు తర్వాత అతణ్ని సబర్మతి జైలుకు తరలించారు. మిగతా నిందితులను నల్లగొండ జిల్లా జైలుకు పంపారు. తీర్పు నేపథ్యంలో సోమవారం కోర్టు వద్ద ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి. దీంతో.. ఇద్దరు డీఎస్పీలు, ఐదుగురు సీఐలు, పలువురు ఎస్సైలు, కానిస్టేబుళ్లు కలిపి.. మొత్తం 150 మంది బందోబస్తు నిర్వహించారు. మీడియా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు అధికసంఖ్యలో రావడంతో.. కోర్టు ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ తీర్పుపై ప్రజాసంఘాల నాయకులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

**శిక్ష తగ్గించాలని వేడుకున్న నిందితులు**

జస్టిస్ రోజారమణి తీర్పును వెలువరించడానికి ముందు నిందితులతో.. ‘‘చెప్పుకోవడానికి ఏమైనా ఉందా?’’ అని ప్రశ్నించారు. ఆ వెంటనే.. నిందితులు ఒక్కొక్కరుగా తమకు శిక్షను తగ్గించాలని వేడుకున్నారు. ‘‘నా కుటుంబానికి నేనే ఆధారం. నా తండ్రి ఇటీవలే చనిపోయారు. కర్మకాండలను నిర్వహించాల్సి ఉంది. నా తల్లిని పోషించాల్సిన బాధ్యత నాపైనే ఉంది’’ అని సుభాష్ శర్మ జడ్జిని వేడుకున్నాడు. అస్ఘర్‌అలీ, అబ్దుల్‌బారీ, అబ్దుల్‌కరీం కూడా చిన్న పిల్లలున్నారని, గుండె, ఇతర అనారోగ్య సమస్యలున్నాయని, పిల్లల బాధ్యత తమపైనే ఉన్నందున శిక్షను తగ్గించాలని జడ్జిని కోరారు. శ్రవణ్‌కుమార్ తనకు పెళ్లికావాల్సిన ఇద్దరు కుమార్తెలున్నారని, నిరుద్యోగి అయిన కుమారుడు ఉన్నాడని, ఈ కేసులో తన ప్రమేయమేమీ లేదనే విషయం అందరికీ తెలుసనని చెప్పారు. డ్రైవర్ శివ తన భార్య విడాకులిచ్చిందని, ఇద్దరు చిన్నపిల్లల బాధ్యత తనపైనే ఉందని.. ఆటోడ్రైవర్ నిజాం కూడా తనను భార్య విడిచివెళ్లిందని, చిన్న పిల్లలు అనాథలవుతారని, తనకు గుండె సమస్యలున్నాయని, క్షమించి విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**కోర్టుకు రాని అమృత, ప్రణయ్ కుటుంబీకులు**

తీర్పు సందర్భంగా అమృత, ప్రణయ్ తల్లిదండ్రులు కోర్టుకు రాలేదు. అమృత రెండ్రోజుల క్రితమే తన ఫోన్‌ను స్విచాఫ్ చేసుకున్నారు. తీర్పు వెలువడ్డాక ప్రణయ్ తండ్రి బాలస్వామి, తన కుమారుడి సమాధి వద్దకు వెళ్లి, నివాళులర్పించారు. అక్కడ, తన ఇంటి వద్ద కంటతడితో మీడియాతో మాట్లాడారు. ‘‘ప్రణయ్ హత్యతో నేను కుమారుడిని, అమృత తన భర్తను, నా మనవడు తండ్రిని కోల్పోయారు. ఈ హత్య తర్వాత చాలా కులోన్మాద హత్యలు జరిగాయి. హత్యలు చేసేవారికి ఈ తీర్పు కనువిప్పు కావాలి’’ అని వ్యాఖ్యానించారు. కాగా, ప్రణయ్ హత్య తర్వాత అమృత తన అత్తింట్లోనే ఉన్నారు. అక్కడే ఓ బాబుకు జన్మనిచ్చారు. మారుతీరావు ఆత్మహత్య తర్వాత అమృత తన తల్లి గిరిజను దరిచేర్చుకున్నారు. అత్తింటితో సంబంధాలు కొనసాగిస్తూనే.. తల్లి, తన కుమారుడితో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నారు. ‘అమృత ప్రణయ్’ పేరుతో 5 లక్షల సబ్‌స్క్రైబర్లున్న ఓ యూట్యూబ్ చానల్‌ను నిర్వహిస్తున్నారు.




# ఆర్థిక ఇబ్బందులకు
# కుటుంబం బలి

- ఫ్యాన్‌కు ఉరి వేసుకుని దంపతుల బలవన్మరణం
- ఇద్దరు పిల్లలకు విషమిచ్చినట్లుగా అనుమానం
- హైదరాబాద్ హబ్సిగూడలో విషాద ఘటన
- మృతుల స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా మోకురాల



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆర్థిక ఇబ్బందులకు నలుగురు సభ్యుల కుటుంబం బలైన విషాద సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న భార్యాభర్తలు, అంతకుముందు తమ ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చినట్లుగా అనుమానిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మోకురాలకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి (40), కవితారెడ్డి (35) దంపతులు హబ్సిగూడ మహేశ్వర్‌నగర్‌లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ సమీపంలోని ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. వారికి తొమ్మిదో తరగతి చదువుతున్న శ్రీతరెడ్డి (13), ఐదవ తరగతి చదువుతున్న విశ్వంత్‌రెడ్డి (10) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి గతంలో నారాయణ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశాడు. గత ఆరు నెలల నుంచి ఉద్యోగం లేకపోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

సోమవారం రాత్రి సమీపంలో ఉండే బంధువులు ఫోన్ చేస్తే దంపతులు ఎత్తలేదు. దీంతో అనుమానం వచ్చి ఇంటికి రాగా చంద్రశేఖర్‌రెడ్డి, కవితారెడ్డి చెరొక గదిలో సీలింగ్ ఫ్యాన్లకు చున్నీతో ఉరి వేసుకుని కన్పించారు. ఓ గదిలో మంచంపై పిల్లలిద్దరూ చనిపోయి కన్పించారు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఘటనా స్థలానికి చేరుకున్న ఓయూ పోలీసులు, నలుగురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శ్రీత అబిడ్స్‌లోని ఫిట్జీ స్కూల్లో, విశ్వంత్ హబ్సిగూడలోని జాన్సన్ గ్రామర్ స్కూల్లో చదువుతున్నట్లు తెలిసింది.


# రేవంత్‌రెడ్డిది
# 20% కమీషన్ల పాలన

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమికి సీఎం రాజీనామా చేయాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రచార సభల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు తన పాలనకు రెఫరెండం అన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మారుస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ మంచివారని, కిషన్‌రెడ్డి చెడ్డ అని సీఎం అంటున్నారని, మరి రాహుల్‌గాంధీ కూడా చెడ్డవారేనా అని ప్రశ్నించారు. రెవెన్యూ శాఖలో భూములకు క్లియరెన్స్ ఇవ్వాలన్నా.. పురపాలిక, ఆర్థికశాఖల్లో బిల్లుల చెల్లింపులకు కమీషన్లు తీసుకుంటున్నారని.. రేవంత్‌ది 20 శాతం కమీషన్ల పాలన అని ఆరోపించారు. జనగామ, హనుమకొండలలో సోమవారం హరీశ్‌రావు పర్యటించారు. భారాస సభకు స్థలపరిశీలన చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ‘ఏప్రిల్ 27న వరంగల్‌లో భారాస రజతోత్సవ సభ నిర్వహిస్తున్నాం. త్వరలో సభాస్థలాన్ని ఖరారు చేస్తాం. కృష్ణా జలాలను ఏపీ సీఎం చంద్రబాబు దోచుకెళ్తుంటే తన గురువే కదా.. అని రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తున్నారు. ఉమ్మడి వరంగల్‌లో 33 రోజులు దేవాదుల పంపులను ఆన్ చేయకపోవడంతో లక్షల ఎకరాల్లో వరి పంట ఎండిపోతోంది. నాడు కేసీఆర్ జలాలను ఒడిసిపట్టి రైతన్నలకు సాగునీరందిస్తే, నేడు రేవంత్‌రెడ్డి నీళ్లను విడిచిపెడుతూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారు’ అని ఆరోపించారు.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
11.03.205
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## శబరిమల దర్శనానికి కొత్త మార్గం

విశాలభారతి, నేషనల్ బ్యూరో: శబరిమల అయ్యప్ప భక్తులు ఎప్పటి నుంచో చేస్తున్న డిమాండ్‌పై ట్రావన్‌కోర్ దేవస్వం బోర్డ్ (టీడీబీ) కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప స్వామి దర్శన మార్గంలో మార్పులు చేస్తామని ప్రకటించింది. అయ్యప్ప సన్నిధానంలోని పవిత్రమైన 18 మెట్లను ఎక్కిన వెంటనే, స్వామిని దర్శించుకునేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తామని వెల్లడించింది. ఇప్పటి వరకు 18 మెట్లను ఎక్కిన తర్వాత, ఒక వంతెన వైపుగా భక్తులను పంపేవారు. దాని మీదుగా క్యూ లైనులో పంపుతూ కేవలం 5 సెకన్లు అయ్యప్పను దర్శించుకునేందుకు అనుమతిస్తున్నారు. అయ్యప్పను దర్శించుకుంటున్న లక్షల మందిలో దాదాపు 80శాతం మందికి సంతృప్తికరమైన దర్శనం కలగలేదు అని టీడీబీ అధ్యక్షుడు పి.ఎస్.ప్రశాంత్ అన్నారు. దీనిపై దేవస్థానం బోర్డుకు భక్తుల నుంచి వేల సంఖ్యలో లేఖలు, విజ్ఞప్తు వచ్చని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



# ఎమ్మెల్సీల ఎన్నిక ఏకగ్రీవమే

తరువాయి భాగం నెల్లికంటి సత్యం అసెంబ్లీలో ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి సోమవారం తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, సీపీఐ నేత కె.నారాయణ, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. మజ్లిస్ ఎమ్మెల్యేలు జాఫర్ హుసేన్, ఖాజా మొయినుద్దీన్ సైతం పాల్గొనడం ద్వారా.. అధికార కాంగ్రెస్‌కే తమ మద్దతు ఉంటుందని స్పష్టత ఇచ్చినట్లయింది. తొలుత కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థుల తోపాటు సీఎల్పీ కార్యాలయానికి చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడి నుంచి అసెంబ్లీలోకి వెళ్లి అభ్యర్థులతో నామినేషన్ వేయించారు. నిర్ణీత సమయానికి సీఎల్పీ కార్యాలయానికి రాలేకపోయిన విజయశాంతి.. నేరుగా ఎన్నికల అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. అలాగే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్.. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో నామినేషన్ సమర్పించారు. కాగా, నిబంధనల ప్రకారం పది మంది ఎమ్మెల్యేల సంతకాలతో మూడు పార్టీలకు చెందిన ఐదుగురు మాత్రమే నామినేషన్లు వేయడంతో.. వారి ఎన్నిక ఏకగ్రీవం కావడం లాంఛనమే. అయితే, ఈ ఐదుగురే కాకుండా మరో ఆరుగురు ఇండిపెండెంట్లూ నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, ప్రతిపాదిత ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా దాఖలైన ఆ నామినేషన్లు మంగళవారం నాటి పరిశీలనలో తిరస్కరణకు గురికానున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 13న సాయంత్రం 3 గంటల వరకూ గడువు ఉంది. ఆ వెంటనే ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించనున్నారు.

**ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు**

ఎమ్మెల్సీ ఎన్నికలకు సీహెచ్ చంద్రశేఖర్, బి.తిలక్, శ్రీకాంత్, కంటె సాయన్న, జాజుల భాస్కర్, కె.బూజరాజు అనే ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఒక్కో అభ్యర్థికి 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలతో సిఫార్సు చేయాలనే నిబంధన ఉంది. కానీ వీరి తరపున ఒక్క ఎమ్మెల్యే కూడా సిఫార్సు చేయనందున వీరి నామినేషన్లను తిరస్కరించే అవకాశాలున్నాయి. ఈనెల 13 వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. శాసనసభలో కాంగ్రెస్, భారాసలకు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలం ప్రకారం నిర్ణీత ఐదుగురు అభ్యర్థులే ఎమ్మెల్యేల సంతకాలతో నామినేషన్లు దాఖలు చేయడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు 13న ప్రకటించే అవకాశాలున్నాయి.

**రేవంత్‌ను కలిసిన అద్దంకి, విజయశాంతి**

కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉన్న అద్దంకి దయాకర్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించినందుకు సీఎం రేవంత్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి సైతం సీఎం నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# కేంద్ర నిధులపై చర్చకు సిద్ధమా..?



తరువాయి భాగం

ధర్నా చేయాల్సింది ప్రధాని ఇంటి ముందు కదా! అని సీఎం రేవంత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అన్నప్పుడు పద్ధతిగా భూసేకరణ జరిపించాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, లక్ష్మణ్‌పై ఉందన్నారు. హైదరాబాద్‌లో జైపాల్‌రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తుందే తప్ప.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో కనిపించడంలేదని ఎద్దేవా చేశారు. మెట్రో, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్‌రోడ్డు, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మెజారిటీ నిధులు తెస్తే కిషన్‌రెడ్డికి నెక్లెస్ రోడ్డులో సన్మానం చేసి.. చేతికి గండపెండేరం తొడుగుతానన్నారు. భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిది అయినప్పుడు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులపై భట్టివిక్రమార్క నేతృత్వంలో జరిగిన సమావేశంలో చర్చించేందుకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ హైదరాబాద్‌కు వచ్చి సమీక్ష నిర్వహించినప్పుడు సికింద్రాబాద్‌లోనే ఉన్న కిషన్‌రెడ్డి.. ఆ సమావేశానికి వెళితే కేసీఆర్ బాధపడతారని హాజరు కాలేదా?అని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఇదీ అని ఎద్దేవా చేశారు.

**జీతం తీసుకుంటూ పనిచేయని కేసీఆర్**

కేసీఆర్ స్టేచర్ ఏంటి, రేవంత్ స్టేచర్ ఏంటంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం స్పందిస్తూ, "నేను ఈ రాష్ట్రానికి సీఎంను. కేసీఆర్ మాజీ సీఎం. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనొక పార్టీకి, నేనొక పార్టీకి అధ్యక్షులుగా ఉన్నాం. ఆ ఎన్నికల్లో కేసీఆర్‌ను అధికారం నుంచి దించాను. లోక్‌సభ ఎన్నికల్లో గుండుసున్న చేశాను. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు వచ్చేసరికి అభ్యర్థిని కూడా పెట్టలేకపోయారు. కేసీఆర్, కేటీఆర్‌కు బలుపు తప్ప ఏముంది? రోజూ ఇంత మందు తాగితే.. డ్రగ్స్ పార్టీల్లో పాల్గొంటే స్టేచర్ వస్తదా?"అని ఫైర్ అయ్యారు. అడ్డగోలుగా మాట్లాడటంలో కేసీఆర్‌ను మించినోడు దేశంలోనే లేడన్నారు. ఇప్పటిదాకా అసెంబ్లీలో తాను అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేసినట్లుగా రికార్డుల్లోనే లేదని తెలిపారు. ప్రతిపక్షం లేని రాజకీయం చేయాలని తాము కోరుకోవడంలేదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి జీతభత్యాలు తీసుకుంటూ పనిచేయనివారు దేశంలో కేసీఆర్ ఒక్కరేనని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం అప్పులు రూ.3.75 లక్షల కోట్లేనని అబద్ధాలు చెప్పారని, తాము అధికారంలోకి వచ్చాక లెక్కలు చూస్తే రూ.7.11 లక్షల కోట్ల మేరకు అప్పులు ఉన్నాయని తెలిపారు. పదేళ్లలో అప్పులు, తప్పులు తప్ప కేసీఆర్, కేటీఆర్ చేసిందేమీ లేదని, వాటిని సరిదిద్దే ప్రయత్నం తాము చేస్తున్నామని చెప్పారు.

**బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీకే..**

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా వస్తుందని ముందే చెప్పాను. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస పోటీ చేయదని కూడా ముందే చెప్పా. అవే జరిగాయి. ఎన్నికల్లో పోటీచేయని భారాసకు తెలంగాణతో ఏం సంబంధం? హరీశ్‌రావు పూర్తిగా భాజపాకు లొంగిపోయారు. పెద్దఎత్తున నోట్లు పంచి.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస ఓట్లన్నీ భాజపాకు వేయించారు. కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీసి ఓడించారు. మోసం ఎప్పుడైనా తాత్కాలికంగా విజయం సాధిస్తుంది.

**పాత నోటిఫికేషన్లలోని నిబంధనలను మార్చలేం**

బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తర్వాత ఏం చేస్తుందో చూసి స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయిస్తాం. తుమ్మిడి హెట్టికి మహారాష్ట్రలో భూసేకరణకు ప్రయత్నిస్తున్నాం. మందకృష్ణ అంటే నాకు గౌరవం. కానీ, ఆయన బీజేపీ నేతల మాదిరిగా మాట్లాడుతున్నారు. గతంలో ఇచ్చిన ఉద్యోగాల నోటిఫికేషన్లలోని నిబంధనలు ఇప్పుడు మార్చడం సాధ్యం కాదు. కొత్త రిజర్వేషన్ల నిబంధనలను పాత నోటిఫికేషన్లకు వర్తింపజేస్తే కోర్టులు కొట్టివేస్తాయి. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కొత్త నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇకముందు ఇచ్చే నోటిఫికేషన్లకు కొత్త నిబంధనలు వర్తిస్తాయి. ఏపీలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ మొదలుపెట్టకపోయినా.. అక్కడ మాదిగలకు న్యాయం జరిగిందని చెబుతారా? ఇక్కడ వర్గీకరణ చేస్తే అన్యాయం జరిగినట్లా?

**అధిక విస్తీర్ణంలో రెండో పంట సాగు..**

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నుంచి నీరు రాకుండానే గత వానాకాలంలో రికార్డుస్థాయిలో పంటలు పండాయి. గతంలో ఎప్పుడూ రెండో పంట 35 లక్షల ఎకరాల్లో వేసేవారు. ఇప్పుడు మొదటిసారి 55 లక్షల ఎకరాల్లో వేశారు. నీరు సర్దుబాటు చేయడానికి నీటిపారుదలశాఖ ముందే ప్రణాళిక విడుదల చేసింది. కమీషన్లకు కక్కుర్తి పడి చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి.. కాళేశ్వరం నీళ్లతోనే పంటలు పండాయనే కథలను భారాస నేతలు ఎంతకాలం చెబుతారు? రాష్ట్రంలో గత వానాకాలంలో రికార్డుస్థాయిలో పంటలు పండితే కరవు వచ్చిందని ఎలా అంటారు? రాయలసీమను రతనాల సీమ చేస్తానని గతంలో చెప్పిందెవరు? జగన్‌ను ప్రగతిభవన్‌కు పిలిచి.. రాయలసీమ ఎత్తిపోతలకు వ్యవహారమంతా నడిపింది కేసీఆర్ కాదా? ఎస్ఎల్‌బీసీని గత పదేళ్లలో పూర్తిచేసి ఉంటే.. గ్రావిటీలో 3.50 లక్షల ఎకరాలకు నేరుగా నీరు వచ్చి ఉండేది. దాన్ని పడావు పెట్టింది కేసీఆరే కదా? రాష్ట్రంలో ఏదైనా దుర్ఘటన జరిగితే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు పైశాచిక ఆనందం పొందుతున్నారని రేవంత్ అన్నారు.

# టీడీఆర్ స్కామ్‌కు సీఎం రేవంత్ భారీ కుట్ర

- సీఎం వద్ద ఉండే రియల్ ఎస్టేట్ బ్రోకర్ల నిర్వాకం
- హైదరాబాద్‌లో టీడీఆర్ పరిధి భూములను వాళ్లు విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నరు
- భూముల ధరలను పెంచుకొని వేలాది కోట్లు కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కుట్ర
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్
- అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వస్తారని వెల్లడి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ట్రాన్స్‌ఫరెబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)లో భారీ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి వద్ద ఉన్న ముగ్గురు, నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు హైదరాబాద్‌లో టీడీఆర్ పరిధి భూములను విచ్చలవిడిగా కొంటున్నారని వెల్లడించారు. నగరంలో విచ్చలవిడిగా నిర్మాణాలున్నాయని చెప్తూ ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ) అమలు కోసం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని, దీనిపై ప్రకటన రాగానే టీడీఆర్ భూముల ధరలకు రెక్కలు వస్తాయని వెల్లడించారు. దీన్నే ఇన్‌సైడ్ ట్రేడింగ్ అంటారని, వేల కోట్లు కొల్లగొట్టేందుకు రేవంత్, తన చుట్టూ ఉన్న రియల్ బ్రోకర్లు ఈ కుట్రకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీఆర్ఎస్ తరఫున దాసోజు శ్రవణ్ సోమవారం నామినేషన్ వేయగా కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ శాసనసభ పక్ష కార్యాలయంలో ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, విజయుడు, ముఠాగోపాల్, దాసోజుతో కల్సి మీడియా చిట్ చాట్‌లో కేటీఆర్ మాట్లాడారు. టీడీఆర్‌ల పద్ధతిలో జీహెచ్ఎంసీ ఇప్పటికే ప్రజల వద్ద నుంచి 400 ఎకరాల భూమిని సేకరించిదన్నారు. ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా, ప్రజలకు ఉపయోగపడే ఈ విధానాన్ని రేవంత్ తన అక్రమ సంపాదనకు మార్గంగా మార్చుకుంటున్నాడని చెప్పారు. ఇక బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే.. చనిపోయే దాకా ఆయన ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి బీజేపీకి కోవర్టుగా పని చేస్తున్నాడని, రాహుల్‌గాంధీ రాజస్థాన్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులున్నారంటూ చేసిన వ్యాఖ్యలు రేవంత్‌ను ఉద్దేశించినవేనని ఆరోపించారు. ఢిల్లీలో రేవంత్ మాట నడవడంలేదని, అందుకే ఆయన చెప్పినవారిని ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించలేదన్నారు. బీజేపీతో లోపాయికారి ఒప్పందాల కోసమే ఢిల్లీ వెళ్తున్నాడని ఆరోపించారు. 11 అంశాలతో ప్రధానిని కలిశానంటున్న రేవంత్ అసలు ఎజెండా వేరుగా ఉందని, మంత్రి శ్రీధర్‌బాబును బయటకు పంపి మోదీతో రేవంత్ ఏం మాట్లాడారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి దొంగాట ఆడుతున్నారని ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం రోజు కేసీఆర్ అసెంబ్లీకివస్తారని చెప్పారు. కేసీఆర్ స్థాయికి రేవంత్ ఆవగింజంత కూడా సరిపోడన్నారు. మరోసారి ఫార్ములాఈ రేసు కేసును ముందుకుతెస్తారని, 16న బడ్జెట్ పెట్టి 17న నోటీసులు ఇచ్చి మళ్లీ తనను పిలుస్తారని చెప్పారు. గతంలో 46 కోట్లతో ఫార్ములాఈ రేసు నిర్వహిస్తే అవినీతి, కేసులు అంటూ మాట్లాడిన రేవంత్ 200 కోట్లు పెట్టి ప్రపంచ సుందరి పోటీల నిర్వహణ వల్ల ఉద్యోగాలు వస్తాయా అన్నది చెప్పాలన్నారు.

# గ్రూప్–1 ఫలితాలు విడుదల




తరువాయి భాగం

మార్కులు పొందుపరిచింది. సోమవారం టీజీపీఎస్సీ కార్యాలయంలో గ్రూప్ 1 అభ్యర్థుల ప్రాథమిక మార్కులను టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్‌తో పాటు కమిషన్ సభ్యులు అమీరుల్లాఖాన్, ప్రొఫెసర్ నర్రి యాదయ్య, వై.రామమోహన్‌రావు, పాల్వాయి రజినీకుమారి పాల్గొన్నారు. ఈ నెల 16 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో సబ్జెక్టుల వారీగా మార్కులు అందుబాటులో ఉంటాయని వెంకటేశం తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ ఐడీ, హాల్‌టికెట్ నంబరు, పుట్టిన తేదీ నమోదు చేయాలని, ఆ తర్వాత మొబైల్ నంబరుకు వచ్చిన ఓటీపీ ఎంట్రీ చేసి.. మార్కులను చూసుకోవచ్చని వివరించారు. ఈ జాబితాను డౌన్‌లోడ్ చేసుకుని తదుపరి నియామక ప్రక్రియ కోసం భద్రపరుచుకోవాలని సూచించారు.

రీకౌంటింగ్‌కు 15 రోజుల గడువు ఇచ్చారు. దీనికోసం ప్రతి పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో పలువురికి 60 మార్కులు దాటి వచ్చాయని తెలిసింది. సోమవారం సాయంత్రం వరకు అందించిన సమాచారం మేరకు హన్మకొండ విద్యానగర్‌కు చెందిన జిన్న తేజస్విని 532.5 మార్కులు సాధించారు. జనరల్ ఎస్సేలో 79.5, హిస్టరీ, కల్చర్, జాగ్రఫీలో 102, ఇండియన్ సొసైటీ, కానిస్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్‌లో 89.5, ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్‌లో 113.5, సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డేటా ఇంటర్‌ప్రెటేషన్‌లో 68, తెలంగాణ మూమెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్‌లో 80 మార్కులు సాధించారు. అర్హత పరీక్ష జనరల్ ఇంగ్లీష్‌లో తేజస్విని 150కి 121 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించినవారి వివరాలపై రీకౌంటింగ్ గడువు ముగిశాక 15 రోజుల తర్వాత స్పష్టత రానుంది. టీజీపీఎస్సీ ముందుగా ప్రకటించిన ప్రకారం గ్రూప్2 పరీక్ష జనరల్ ర్యాంకింగ్ జాబితాను నేడు విడుదల చేయనుంది. అలాగే గ్రూప్3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను మార్చి 14న విడుదల చేయనున్నారు.

**జనరల్ ర్యాంకు జాబితాకు 20 రోజులు**

మార్కులపై అభ్యర్థులకు అనుమానాలుంటే రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత జనరల్ ర్యాంకు జాబితా వెల్లడించనున్నారు. ఇందుకు 20 రోజులు పట్టే అవకాశం ఉంది. జనరల్ ర్యాంకు జాబితా, మెరిట్ ఆధారంగా 1:2 నిష్పత్తిలో ధ్రువీకరణపత్రాల పరిశీలన జరుగుతుంది. సోమవారం మార్కుల వెల్లడి అనంతరం కొంత సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. ఒక్కసారిగా 20 వేల మంది మార్కులను తెలుసుకునేందుకు ప్రయత్నించడంతో సర్వర్‌పై ఒత్తిడి ఏర్పడింది. ఓటీపీ రావడంలో ఆలస్యమైంది. అయితే 2 గంటల వ్యవధిలోనే పరిస్థితి కొలిక్కివచ్చింది.



# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఈనెల 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో.. సభ నిర్వహణ ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమీక్షించారు. అసెంబ్లీ హాలులో సోమవారం నిర్వహించిన సమావేశంలో సీఎస్ ఎ.శాంతికుమారి, డీజీపీ జితేందర్, హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు, చీఫ్ మార్షల్ కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు. "రాష్ట్ర శాసనసభ సమావేశాల హుందాతనాన్ని పెంపొందించేలా ఏర్పాట్లు ఉండాలి. ఈసారి బడ్జెట్ సమావేశాలు కాబట్టి ఎక్కువ రోజులు జరుగుతాయి. ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి. సభ్యులడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలి. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో ముద్రించి.. ముందస్తుగా సభ్యులకు అందిస్తే.. వారు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. సజావుగా జరగడానికి పోలీసుశాఖ తరపున చర్యలు తీసుకోవాలి. సమావేశాలు జరిగే రోజుల్లో అసెంబ్లీ, శాసనమండలి చుట్టూ మూడంచెల భద్రతను కట్టుదిట్టం చేయాలి" అని వారు ఆదేశించారు. అంతకుముందు సచివాలయంలో శాసనసభ, మండలి సమావేశాల ఏర్పాట్లపై సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సీఎస్ సూచించారు.

## లలిత్ మోదీకి షాక్.. వనాటు పౌరసత్వం రద్దు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఐపీఎల్ నిధుల కుంభకోణంలో నిందితుడైన మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి గట్టి షాక్ తగిలింది. గత 15 ఏళ్లుగా బ్రిటన్‌లో తలదాచుకుంటున్న ఆయన ఇటీవల పొందిన వనాటు పౌరసత్వం రద్దయింది. ఆయన పాస్‌పోర్టును రద్దు చేయాలని ఆ దేశ ప్రధాని జోథం నపాట్ ఆదేశించారు. దీనిపై చర్యలు చేపట్టాలని సోమవారం ఆయన పౌరసత్వ కమిషన్‌కు సూచించారు. భారత పౌరసత్వాన్ని వదులుకుని వనాటులో స్థిరపడాలని భావించిన లలిత్ మోదీ.. ఇటీవలే తన పాస్‌పోర్టును రద్దు చేయాలని లండన్‌లోని భారత హైకమిషన్‌లో దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వం లలిత్ మోదీ పాస్‌పోర్టును రద్దు చేస్తే బ్రిటన్‌లో అక్రమంగా నివసిస్తున్నట్లవుతుంది. వనాటు ఎలాగూ పాస్‌పోర్టును రద్దు చేయడంతో ఆయనకు ఎటూ పాలుపోదు.



## కాంగ్రెస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**జనగామ, విశాలభారతి:**

పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లేకుండానే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలు పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంపై గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు పాలకుర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్,మాజీ జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు,జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. క్యాంపు కార్యాలయంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయ సమావేశాన్ని నిర్వహించారని, అలాగే పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేయడం పూర్తిగా చట్ట విరుద్ధమైన చర్యని,నిబంధనలకు విరుద్ధమే కాకుండా పరిపాలనా వ్యవస్థ పారదర్శకతను దెబ్బతీసే విధంగా ఉందని,కావున చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలి

**నూతనకల్, విశాలభారతి:**



ఎస్సారెస్పీ కాలువలకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని, ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని నూతనకల్ మండలం తహసిల్దార్ గారికి సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో మెమొరాండం ను అందజేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) మండల ప్రధాన కార్యదర్శి ముప్పాని సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నూతనకల్ మండలంలో రైతాంగం వరి పంటను అధికంగా సాగు చేశారు. ఎస్సారెస్పీ కాలువలకు తగిన సాగునీరు అందజేయకపోవడంతో వరి పంట పొలాలు ఎండిపోతున్నాయి. దీనితో రైతాంగంలో తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెళ్లదని దిగులుతో ఆవేదనకు గురవుతున్నారు. వారబందీ పేరుతో ఎస్సారెస్పీ కాలువలకు నీటిని విడుదల చేసిన నూతనకల్ మండలంకు చివరి ఆయకట్టు వరకు అందకపోవడంతో కనీసం చెరువులు, కుంటలు కూడా నింప లేని పరిస్థితి ఏర్పడింది. దీనితో పశువులు తాగడానికి కూడా నీళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒక చుక్క నీరు కూడా ఇవ్వలేమని ప్రకటించడంను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు దాసరి శ్రీనివాస్, భూపాల్ రెడ్డి,పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, రామస్వామి,కూసు రాము, జక్కుల రవి తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వాన్ని చాటుకున్న కోదాడ ఆర్టీసీ డ్రైవర్ రాంబాబు

**కోదాడ, విశాలభారతి:**

కోదాడ ఆర్టీసీ బస్ డిపోకి చెందిన డ్రైవర్ జె రాంబాబు కోదాడ నుండి వయా మాచర్ల నుంచి హైదరాబాదు సర్వీస్ చేస్తుండగా మాచర్లలో సిహెచ్ నరసింహారావు అనే ప్రయాణికుడు ఎక్కి హైదరాబాదులో దిగినాడు. దిగే క్రమంలో తన బ్యాగుని మర్చిపోయి వెళ్ళిపోయాడు బ్యాగును గమనించిన ఆర్టీసీ డ్రైవర్ రాంబాబు మహాత్మ గాంధీ బస్ స్టేషన్ లో ఆర్టీసీ ఎస్ఎం సెక్యూరిటీ సిబ్బందికి అందించగా వారు బ్యాగు తెరిచి చూడగా ల్యాప్టాప్ క్యాష్ గమనించారు. బ్యాగ్ లో వేరే వాళ్ళ కాంటాక్ట నెంబర్ ద్వారా సంబంధిత వ్యక్తి కాంటాక్ట నెంబరు సేకరించి ఫోన్ చేసి తనకి తన డబ్బులను వస్తువులను అప్పగించడం జరిగింది. బాధ్యతతో బ్యాగు తీసుకొచ్చి అప్పజెప్పిన కోదాడ ఆర్టీసీ డ్రైవర్ రాంబాబును ఆర్టీసీ సిబ్బంది, పలువురు ప్రయాణికులు అభినందించారు.



## సాగు నీరు విడుదల చేయడం నా పూర్వజన్మ సుకృతం

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- 500 ఎకరాలకు పైగా పొలాలకు సాగునీరు విడుదల

**మణుగూరు, విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని దోమల వాగు ప్రాంతం గుండా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు వెళ్తున్న క్రమంలో ఈ ప్రాంత రైతులకు సుమారు 600 ఎకరాలకు సాగునీరు అందిస్తే ఈ ప్రాంత రైతులకు అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఆయన స్పందించి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి సోమవారం ఉదయం నీరు విడుదల చేశారు. దీంతో నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 1000 ఎకరాల మేర బూర్గంపాడు మండలం దోమలవాగు చెరువు ప్రాంతంలో పండిస్తున్న రైతులకు సాగునీటి ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సీతారామ ప్రాజెక్టు కాలువ నుండి టేకుల చెరువు వాగు, దోమలచెరువు ప్రాంతాలకు 75 హెచ్పి కెపాసిటీ గల మోటార్ల సహాయంతో నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పని కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను చేయటం చాలా సంతోషంగా ఉందని, 10 తేదీ చరిత్రలో నిలిచిపోతుందని తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రైతులకు ఈ నియోజకవర్గంలో ఏఏ ప్రాంతాల్లో అవసరం ఉందో ఆయా ప్రాంతాల్లో సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందజేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు , మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పలువు రైతులు పాల్గొన్నారు.

## ఇది కాస్టం కాదు.. ఓ మిర్చి రైతు కష్టార్జితం

- ఓ మిర్చి రైతు కష్టార్జితం నిప్పుల పాలయ్యింది
- పోలీస్ జాగిలం సహాయంతో దర్యాప్తు వేగవంతం

**పినపాక, విశాలభారతి:**



వెంకట్రావుపేటలో కల్లంలో ఆరబెట్టిన మిర్చిని గుర్తుతెలియని దుండగులు తగలబెట్టారు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఎవరు చేశారో.. ఎందుకు చేశారో తెలియదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు, రైతు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామానికి చెందిన రైతు పురుషోత్తం లక్షల రూపాయల అప్పులు చేసి కౌలుకు తీసుకొని ఆరు ఎకరాల మిర్చి పంటను సాగు చేశాడని పంటను కోసి తోటకు సమీపంలో అదే గ్రామంలో ఎండబెట్టగా ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పంటకు నిప్పు పెట్టడంతో 70 క్వింటాల పంట దగ్ధమైందని స్థానికులు అధికారులకు తెలియజేశారు .ఈ బయ్యారం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ జాగిలం సహాయంతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజకుమార్ దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలియజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు దగ్ధమైన పంటను పరిశీలించి పంచనామా నిర్వహించారు.



## మహిళలకు సన్మానం

**నేరేడుచర్ల, విశాలభారతి:**

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పెన్షనర్స్ బిల్డింగ్ నందు, వివిధ రంగాలలో చేస్తున్న సేవను గుర్తించి,11 మంది మహిళలకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిలకర రామస్వామి, క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ...స్త్రీకి సమున్నత స్థానం దక్కిందని, నేడు ప్రపంచంలో అభివృద్ధిలో స్త్రీలు ముందంజలో ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కొంతం సీతారాం రెడ్డి, క్లబ్ కార్యదర్శి ఎస్ కే యూసుఫ్,ఎం జె ఎఫ్ లయన్ కట్ట శ్రీనివాస్ రెడ్డి,క్లబ్ సభ్యులు నీల శ్రీనివాస్,బోనగిరి అంజయ్య, వల్లూరి శ్రీనివాసరావు,చిత్రం విశ్వనాథ్, మూలగుల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, చింతకుంట్ల పూర్ణ చంద్ర రెడ్డి,సరికొప్పుల నాగేశ్వరరావు, తక్కెళ్ళ నాగార్జున,ఆర్ దీప్లా నాయక్,సన్మాన గ్రహీతలు ఎం సువర్ణ,నరసాకుమారి, సుంకర ప్రదీప్తి,కట్టా మాధవి పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, విశాలభారతి:**

భూపాలపట్నం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి కనీస వసతి సదుపాయాలను కల్పించే లక్ష్యంగా అర్హత ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని భూపాలపట్నం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అమలులో విఫలమైందన్నారు. ప్రజా ప్రభుత్వం పేదలను గుర్తించి పారదర్శకంగా వారికి అనువైన సొంత ఇంటి స్థలాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తుందన్నారు. దశలవారీగా పేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, కనీస సదుపాయాలైన కూడు, గూడు, విద్యా వైద్యం, ఉపాధి కల్పించి, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి, బీ ఆర్ ఎస్ రాష్ట్రాన్ని లూటీ చేసిందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న, పేదలకు అందించే సంక్షేమ పథకాలను విస్మరించబోమని అన్నారు. కార్యక్రమంలో పినపాక తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ సునీల్ కుమార్, ఎంపీఓ కే వెంకటేశ్వరరావు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**మణుగూరు, విశాలభారతి:**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యా బోధన విద్యార్థుల కు వరంగా మారనున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం అంజనాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ.. అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను జిల్లాలో ప్రారంభించామన్నారు. కనుక పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు. బూర్గంపాడు మండలంలో అంజనాపురం, మొరంపల్లి బంజారా, బూర్గంపాడు 2, నాగినేని ప్రోలు మరియు సారపాక లోని గాంధీనగర్ పాఠశా లలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని హైదరాబాదుకు ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## చాకలి ఐలమ్మ సంఘం నూతన కమిటీ
## జిల్లా అధ్యక్షునిగా ఎలిజాల శంకర్

**నల్గొండ, విశాలభారతి:**

చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఐతరాజు లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఫౌండర్ చైర్మన్ రచయిత ఐదారి నాగిళ్ళ శంకర్ పాల్గొని, జిల్లా అధ్యక్షునిగా ఎలిజాల శంకర్ నియామక పత్రంతో పాటు చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని, తెలంగాణ తల్లి వీరనారి చాకలి ఐలమ్మ చరిత్ర పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా ఐదారి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి కొనసాగిస్తూ భావజాల వ్యాప్తి కొరకు పనిచేయడంలో భాగమే నాని అన్నారు. వివిధ జిల్లాల్లో కమిటీలు వేస్తున్న క్రమంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాట గడ్డ నల్గొండ జిల్లాలో వేయడం సంతోషకరమని దీనితోపాటు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లో గ్రామాల్లో కూడా కమిటీ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదిగామ నాగరాజు బుతారాజు సైదులు తుపాకుల ప్రవీణ్,ప్రసాద్ భూతరాజు గిరి, రాంబాబు లింగస్వామి,శంకర్ ఐతరాజు యాదగిరి,ప్రసాద్ ఎస్ యాదగిరి పి నరసింహ దేవేందర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
11.03.205
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## శబరిమల దర్శనానికి కొత్త మార్గం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** శబరిమల అయ్యప్ప భక్తులు ఎప్పటి నుంచో చేస్తున్న డిమాండ్‌పై ట్రావన్‌కోర్ దేవస్వం బోర్డ్ (టీడీబీ) కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప స్వామి దర్శన మార్గంలో మార్పులు చేస్తామని ప్రకటించింది. అయ్యప్ప సన్నిధానంలోని పవిత్రమైన 18 మెట్లను ఎక్కిన వెంటనే, స్వామిని దర్శించుకునేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తామని వెల్లడించింది. ఇప్పటి వరకు 18 మెట్లను ఎక్కిన తర్వాత, ఒక వంతెన వైపుగా భక్తులను పంపేవారు. దాని మీదుగా క్యూ లైనులో పంపుతూ కేవలం 5 సెకన్లు అయ్యప్పను దర్శించుకునేందుకు అనుమతిస్తున్నారు. అయ్యప్పను దర్శించుకుంటున్న లక్షల మందిలో దాదాపు 80శాతం మందికి సంతృప్తికరమైన దర్శనం కలగలేదు అని టీడీబీ అధ్యక్షుడు పి.ఎస్.ప్రశాంత్ అన్నారు. దీనిపై దేవస్థానం బోర్డుకు భక్తుల నుంచి వేల సంఖ్యలో లేఖలు, విజ్ఞప్తు వచ్చని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్స్ ఫలితాలు ఆపాలి

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ కడారి ప్రభాస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు, గ్రూప్ 1,2,3 లతోపాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, మండల సురేందర్, చెప్యాల ప్రకాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, రేణికుంట్ల బిక్షపతి, వేల్పుల పాపక్క, ఐలపాక స్వామి, తాడూరి చిరంజీవి, మట్టెడ లింగయ్య, తూముల స్వామి, గడిపే అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా టీచర్లకు ఘన సన్మానం

- మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రిభాయి పూలే కు 128 వ, వర్ధంతి
- సావిత్రిబాయి పూలేను నేటితరం టీచర్లు ఆదర్శంగా తీసుకోవాలి
- పచ్చునూరి సురేష్ మమతా దంపతులు

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 128 వ, వర్ధంతి సందర్భంగా ముల్కనూర్ లోని ఎస్ఆర్కె హైస్కూల్లో మహిళా టీచర్లను పచ్చునూరి మమత సురేష్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళ లోకానికి విజ్ఞాన వెలుగులు అందించిన సావిత్రిబాయి పూలేను తరం టీచర్లు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, అధ్యాపక బృందం ఉమామహేశ్వరి, రహీంమున్నీసా, ప్రవళిక, సంధ్యారాణి, శృతి, గుంటి అశ్విని, ఆదరి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బిక్కీ బుచ్చయ్య గౌడ్.

**సూర్యాపేట,విశాలభారతి:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బిక్కీ బుచ్చయ్య గౌడ్ డిమాండ్ చేశారు.బీసీ కులాల జనాభా లెక్క ప్రకారం గౌడ్స్ ఓట్లు ఎక్కువ ఉన్నందున గౌడ్స్ ఓట్ల లెక్క ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని, ప్రతి మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తూ గౌడ భవనం కట్టించాలని అన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి సభ్యునికి గౌడ సభ్యత్వం ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే రిలీజ్ చేసి ప్రతి గ్రామానికి 5 ఎకరాల భూమి ఇచ్చి తాటి చెట్లు, ఈత చెట్లు పెంచుటకు సహకరించాలని కోరారు. టిఆర్ఎస్ గవర్నమెంట్ లో హైదరాబాదులో కోకాపేటలో 5 ఎకరాల భూమి కేటాయించడం జరిగిందని, అట్టి భూమిలో భవన నిర్మాణం వెంటనే మొదలు పెట్టాలని, అదే విధంగా ట్యాంకు బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నిర్మించాలని అన్నారు. నీరా కేప్ గౌడ్స్ కు వర్తించేలా చేయాలని, ఇది వరకు వైన్ షాప్ లలో 15 శాతం టెండర్లు గౌడ్స్ కు కేటాయించారని, ఇప్పుడు 25 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు.




## ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించాలి

- 15 విడత సామాజిక తనికి ప్రజా వేదికలో అడిషనల్ పీడీ శిరీష

**సూర్యాపేట,విశాలభారతి:**

గ్రామాలలో ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించాలని అడిషనల్ ఫీడి శిరీష అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 15 వ విడత ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక లో పాల్గొని మాట్లాడారు. ముందుగా అన్ని గ్రామాలలో జరిగిన పనులపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని, ఉపాధి పనులపై అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చిన కూలీల పేర్లను తప్పనిసరిగా మాస్టర్లలో రాయలన్నారు. ఉపాధి హామీ సిబ్బంది తమ కార్యాలయంలో విధిగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, అంబుడ్స్ మెన్ లచ్చిరాం, ఎంపీవో లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో నకిలీ డిఎస్పీ అరెస్ట్

- కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించిన
- ఎస్ పికె నర్సింహా

**సూర్యాపేట,విశాలభారతి:**



ఎస్ఐ ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని బురిడీ కొట్టించిన నకిలీ డీఎస్పీని సూర్యాపేట పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ కేసు కు సంబందించిన వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక 60 ఫీట్ రోడ్డు శ్రీ గ్రౌండ్ హోటల్ వద్ద ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో.. హోటల్ యాజమాన్యం ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. కాగా అతని పేరు బత్తుల శ్రీనివాస్, మట్టపల్లి గ్రామం, మఠంపల్లి మండలం అని తెలిసిందన్నారు. తానే డిఎస్పీగా వ్యవహరిస్తూ అమాయకమైన నిరుద్యోగులను పోలీస్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్, సివిల్ సప్లై లో ఉద్యోగం ఇస్తానని చెప్పి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని తిరిగేవాడని తెలిపారు. గతంలో మఠంపల్లి, రాజమండ్రి టూ టౌన్, నరసరావుపేట రూరల్, త్రిపురాంతకం, మేడికొండూరు, మార్కాపురం ఇలా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో కేసులు అయ్యాయని ఎస్పీ తెలిపారు. కేసులలో జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చి మరల అదేవిధంగా వ్యవహరిస్తూ తిరిగేవాడనీ తెలిపారు. కోదాడ పట్టణంలోని నిరుద్యోగురాలికి ఉద్యోగం ఇప్పిస్తానని 36 లక్షలు వసూలు చేసినట్టుగా తెలిపారు. అలాగే ఇంకొంతమంది నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూలు చేసి గుంటూరులో ఫాచ్చునర్ కార్, ఇన్నోవా లాంటి లగ్జరీ కార్లతో సెల్ఫ్ డ్రైవింగ్ చేస్తూ.. హోటలలో బస చేస్తూ జల్సాలకు తిరిగే వాడిని తెలిపారు. అతని నుంచి 18 లక్షల నగదు రూపాయలు, నలుపు రంగు మహేంద్ర కార్, పోలీస్ డ్రెస్, రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసులకు రివార్డు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్పి నాగేశ్వరావు, డి.ఎస్.పి రవి, సీఐ రాఘవులు, ఎస్ ఐలు సైదులు,ఆంజనేయులు,ప్రవీణ్,ఏడుకొండలు, క్రైమ్ టీం విద్యాసాగర్ రావు,కృష్ణ, కరుణాకర్, సైదులు ,మధు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.నరసింహ

- గౌరవ వందనంతో స్వాగతం తెలిపిన జిల్లా ఆదనపు ఎస్పీ అడ్మిన్ నాగేశ్వరరావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి.

**సూర్యాపేట, విశాలభారతి:**



సూర్యాపేట జిల్లా ఎస్పి గా నరసింహ ఐపిఎస్ కు బాధ్యతలు ఇచ్చి డిఐజి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట జిల్లా ఎస్పీగా కె. నరసింహ ఐపిఎస్ ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు డీఐజీ సన్ ప్రీత్ సింగ్ నుండి ఎస్పీగా నరసింహ ఐపిఎస్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్పీ గారికి అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు మట్టయ్య, నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, సీఐలు, ఎస్ఐలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.నరసింహ ఐపీఎస్ జిల్లా పోలీసులతో సమావేశం నిర్వహించి సిబ్బంది అందరూ జిల్లాల్లో శాంతిభద్రతల రక్షణకు, పౌరుల రక్షణకు, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై సత్వరం స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని అన్నారు. అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదని అక్రమ రవాణా పై ముందస్తుగా సమాచారం సేకరించి సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ శాఖ నందు సిబ్బందికి క్రమశిక్షణ అనేది అత్యంత ప్రాధాన్యమైనదని తెలిపారు. విధుల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి దర్యాప్తు చేసి కేసులు నమోదు చేయాలని సూచించారు. మహిళలు, పిల్లలు సంభందించిన కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి. పేకాట, గంజాయి తరలింపు, ఇసుక అక్రమ రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఎస్పీ లు, సీఐ లు పోలీసు విధులు, కేసుల దర్యాప్తు, కేసుల నమోదు, స్టేషన్ నిర్వహణ పై క్షేత్ర స్థాయిలో నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.



## ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

- రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్

**కోదాడ, విశాలభారతి:**

ప్రభుత్వం రైతాంగ సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్డీవో సూర్యనారాయణకి వినతి పత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం నేటి వరకు రెండు లక్షలకు పైగా ఉన్న రైతులకు అనేక కారణాల చేత రుణమాఫీ కానీ రైతులకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతులందరి రుణాలు మాఫీ చేయాలన్నారు. సాగు చేసిన భూములు అన్నిటికి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ఖరీఫ్ లో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి నేటి వరకు కూడా బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోస నిధులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యం హెచ్ఎంటి, సింట్లు రకం ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలన్నారు. వరి పంటలు కోతదశకు వస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, నాయకులు బత్తినేని హనుమంతరావు, పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కమతం పుల్లయ్య, మాతంగి గాంధీ, కొండ కోటేశ్వరరావు, లతీఫ్, రెహమాన్, జానీ తదితరులు పాల్గొన్నారు.




## ఎల్కతుర్తిలో జేఏస్ఆర్ చలివేంద్రం ప్రారంభం

**విశాలభారతి, ఎల్కతుర్తి:**

హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేఏస్ఆర్ ఏర్పాటు చేసిన జేఏస్ఆర్ అన్న చలివేంద్ర కేంద్రాన్ని బీజేపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా జేఏస్ఆర్ వరుసగా 4వ సంవత్సరం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.బాటసారులు, ప్రజల దాహం తీర్చేందుకు జేఏస్ఆర్ వాటల్ ఫ్రిజ్ లు ఏర్పాటు చేసి చల్లని మినరల్ వాటర్ అందజేస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మధుకర్ రావు,సీనియర్ నాయకులు కిష్టయ్య,సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బూర్గుల రామారావు,తాజా మాజీ సర్పంచ్లు నిరంజన్ రెడ్డి,సురేష్ రెడ్డి,పెరుగు మధు, డాక్టర్ దేవేందర్ రెడ్డి, చిర్ర శ్రీను కృషాం, రాజు,మాటూరి విద్యా తదితరులు పాల్గొన్నారు

## పిల్లలమర్రిలో వైభవంగా అధ్యయన ఉత్సవం ప్రారంభం

**సూర్యాపేట,విశాలభారతి:**



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి 121 అధ్యయన బ్రహ్మోత్సవాలు సోమవారం సాయంత్రం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఆలయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు ఉత్సవ మూర్తులను ప్రత్యేక అలంకారం చేసి పూజలు చేశారు. యాగ్నికులు మరింగంటి వరదా చార్యులు వైభంగా తొలక్కం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు ధరూరి రాఘవాచార్యులు చింతాడ రామానుజ చార్యులు ఆలయ కమిటీ చైర్మన్ గుకంటి రాజబాబు రెడ్డి వైస్ చైర్మెన్ మంగపండ్ల మల్లికార్జున్ కమిటీ సభ్యులు కంథకట్ల రాంబాబు బంగారి కృష్ణయ్య కోనేటి కృష్ణ బంగారి సైదమ్మ మల్లయ్య కుమ్మరికుంట్ల జానయ్య గంపల శంకర్ చెరుకుపల్లి రాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:**

అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూన ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి అర్హులై ప్రతి ఒక్కరికి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారుకు అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇల్లు కట్టించేలా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందన్నారు. జాబితాలో పేర్లు లేని వారు ఏలాంటి అధైర్యం పడోద్దని, చివరి లబ్దిదారుల జాబితాలను త్వరలో విడుదల కాకనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, కొరివి గంగయ్య, బంటు బద్రి, సాయి పాల్గొన్నారు.



## ఎస్సి వర్గీకరణ తర్వాతే గ్రూప్ ఫలితాలు అనడం అర్ధరహితం

- ఎంఆర్ పిఎస్ నేతల మాటలు తగవు
- మాల విద్యార్థులు

**విశాలభారతి, ఓయూ:**
ఎస్సి వర్గీకరణ తర్వాతే గ్రూప్ 1,2 మరియు ఇతర నోటిఫికెషన్స్ లా రిజల్ట్స్ ప్రకటించాలంటూ మంద కృష్ణ గ్రూప్ 1,2 ఇతర పరీక్షాల ఫలితాలను నిలిపివేయాలి మంద కృష్ణ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్, మాల స్టూడెంట్ జేఏసీ ప్రెసిడెంట్ మాదాసు రాహుల్ రావు, అంసా ఓయు ప్రెసిడెంట్ నామా సైదులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాదిగ మాజీ ఎమ్మెల్యేలు ,మాల సామజిక వర్గానికి 5 % రిజర్వేషన్స్ ఎక్కువ అయ్యాయని చెప్తూ ఎమ్మార్పీస్ నాయకుల మాటలను బలపరుస్తూ మాట్లాడటం చాల సిగ్గుచేటని అన్నారు. మాలలను అవమానిస్తూ వారు ఇప్పటికి ఎక్కువ లబ్దిపొందారు మరియు వారికి 5 % ఎక్కువ అని మాట్లాడటంని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మాల సామజిక వర్గం కోటాలో ఎమ్మెల్యే ,ఎంపీ ,ఎమ్మెల్సీ ,కార్పొరేషన్స్ చైర్మన్ లు అయినా వారంతా మాల సామజిక వర్గానికి అన్యాయం జరుగుతుంటే ఎందుకు మాట్లాడటం లేదు ,మీ పార్టీల్లో ఉన్న ఇతర కులాల నాయకులూ వాళ్ళ కులాన్ని మీదేసుకుని అన్యాయం జరుగుతుంటే ప్రశ్నిస్తున్నారు కదా మీకు ఎందుకు లేదు కులంపై ప్రేమ కులం కోటాలో పదవులు పొంది ,అధికారాన్ని అనుభవించిన మీరు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వర్గీకరణ బిల్లు రాకముందే ఉద్యోగ ఫలితాలను అడ్డుకుంటూ బెదిరింపు చర్యలు చేస్తున్న వారికి బయపడి ఫలితాలను ఆపొద్దని కోరారు. వర్గీకరణ జరిగిన తీరును పునర్పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఫలితాలను షెడ్యూల్ ప్రకారమే విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ కోరుతూ, ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గి ఉద్యగా ఫలితాల నిరయంపై వెనకడుగు వేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని తెలిపారు.మాల కులంలోని మేధావులు , నాయకులూ అన్ని పార్టీల్లో పదవులు పొంది రాజకీయనాయకులుగా మారి ఈరోజు మౌనం వహిస్తున్న అందర్నీ మాల జాతి గమనిస్తుందని,అభిప్రాయభేదాలు ఎన్ని ఉన్న మాల కులంలోని అందరు ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మద్దెల రాజు, సింగి శ్రీకాంత్, మాల శేఖర్, శ్రీకాంత్, సంఖ్య శివకుమార్, సుధాకర్,గంగారాం,రఘు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**డోర్నకల్, విశాలభారతి:**
డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎల మంచిలి తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోతు బద్రు తల్లి బానోతు లాలమ్మ సోమవారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు లాల్ సింగ్ నాయక్ మృతురాలి కుటుంబాన్ని పూలమాలవేసి పరామర్శించారు. వారి వెంట అడ్వకేట్ బానోతు లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ మంద రవికుమార్, గుగులోతు రెడ్యనాయక్, సూర్య నాయక్, తండా నాయకులు బానోతు సేవు నాయక్ ,టిక్య తదితరులున్నారు.






## ఓటమి విజయానికి పునాది

- స్వయం శక్తితో జీవితంలో రాణించాలి
- మంత్రి సీతక్క.

**విశాలభారతి,ఓయూ:**
ఓటమిని ప్రతి మహిళ తమ విజయాలకు పునాదిగా చేసుకోవాలని తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. కృషి ,పట్టుదల ఉంటే ఇదేమి అసాధ్యం కాదన్నారు. పట్టుదల, కృషి, జ్ఞానాన్ని నమ్ముకున్న వాళ్ళు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పారు. అందుకు తానే పెద్ద ఉదాహరణ అని అన్నారు సీతక్క.జన విజ్ఞాన వేదిక తెలంగాణ మహిళా విభాగం సమతా సబ్ కమిటీ, ఆంధ్ర మహిళా సభ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించాయి. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ. కష్టాలను చూసి ఎవరు కుమిలిపోవద్దన్నారు.కష్టాలను ఇష్టంగా మలుచుకోవడం ప్రతి ఆడపిల్ల నేర్చుకోవాలని అన్నారు. కృషి, పట్టుదల ,ప్రవర్తన, సేవాగుణం మనల్ని ఉన్నత స్థానాల్లో నిలబెడతాయని చెప్పారు. ఆడవాళ్ళపై చులకన భావం నేటికీ ఉందన్నారు. అమ్మాయిలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, లైంగిక దాడులతో వారు తమ డ్రీమ్స్ కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడ, మగ అన్న తేడా ఇంటి నుంచే మొదలవుతుందని చెప్పారు. ఈ భావనను తుంచేందుకు జనవిజ్ఞాన వేదికలాంటి సంస్థలు పాటుపడుతున్నాయని తెలిపారు.మహిళలపై అత్యాచారాలను అరికట్టేందుకు సిలబస్ లో కొత్త పాఠ్యాంశాలను చేర్చుతామన్నారు. ఆడ, మగ అన్న వివక్ష లేకుండా తల్లిదండ్రులు పిల్లలను పెంచాలని సూచించారు.లింగ వివక్షకు వ్యతిరేకంగా అమ్మాయిలు ప్రశ్నించాలన్నారు. తమపై అభాండాలు వేస్తే నిలదీయాలన్నారు. అంతేకానీ ఆత్మహత్య చేసుకోవద్దని కోరారు.ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదన్నారు. మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధి అని చెప్పారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందన్నారు. మహిళా సంఘాలకు ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగడానికి తమ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తోందని అందులో భాగంగానే ఆర్టీసీ అద్దె బస్సుల విధానం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సులకు ఓనర్లుగా మారుతున్నారని చెప్పారు.ఈ సందర్భంగా హిందీ రచయిత్రి కమలా భాసిన్ రాసిన కవితను "నేను ఆడపిల్లను అందుకే తప్పక చదవాలి" పేరుతో జన విజ్ఞాన వేదిక తెలుగులోకి అనువదించిన గోడ పత్రికను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సెమినార్ లో పాల్గొన్న మరో అతిథి ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర మాట్లాడుతూ. సమాజంలో మహిళల పట్ల వివక్ష నేటికీ కొనసాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, ఎం. శ్రీనివాస్, ఎస్పీ లింగస్వామి, విద్యాసాగర్, శరణ్య , ఆంధ్ర మహిళా సభ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. కరుణాదేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై. వసుంధర, అధ్యాపకులు డాక్టర్ ప్రమీల, డాక్టర్ హిమబిందు,డాక్టర్ కిరణ్మయి ,డాక్టర్ రాజ్యలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.



## కర్షకుల దగ్గరికి కరంటోళ్ళ పొలం బాట

- విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

**విశాలభారతి,భీమదేవరపల్లి :**
ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ హనుమకొండ రూరల్ డివిజన్ పరిధిలోని భీమదేవరపల్లి సెక్షన్, డివిజన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారు గోపాలపూర్ క్రాస్ వద్ద కొత్తపల్లికి చెందిన రైతు పొలంలో విద్యుత్ స్తంభాలు వంగిపోయి ప్రమాదకరంగా మారాయి. విద్యుత్ తీగలు రైతుల పొలంలో మనుషులకు తగిలే విధంగా ఉండటంతో రైతు పొలం బాటలో భాగంగా విద్యుత్ స్తంభాలను సరిచేసి కరెంటు తీగలను విద్యుత్ ఉద్యోగులు సరి చేశారు. అంతేకాకుండా రాత్రిపూట ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎవరైనా రైతుకు విద్యుత్ అపాయం కలుగకుండా ఉండే విధంగా ట్రాన్స్ఫార్మర్లను సరి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ లక్ష్మణ్ నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ నాయక్, లైన్మెన్లు విజయ్ కుమార్, బాలరాజు, ఏఎల్ఎంలు మల్లేష్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ప్రకాష్, అనిల్ కట్టర్, శ్రీనివాస్, రైతులు సట్ల భాస్కర్, శంకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబిఏపి రాష్ట్ర కోశాధికారి గా రంగు ముత్యంరాజు ఎన్నిక



**సూర్యాపేట,విశాలభారతి:**
అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర కోశాధికారిగా సూర్యాపేట పట్టణనికి చెందిన రంగు ముత్యంరాజు గురుస్వామి ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు ప్రకటించారు. రంగు ముత్యంరాజు గురుస్వామి ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పదవి బాధ్యత నిర్వహిస్తున్నారు. ముత్యంరాజు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ స్థాపించిన నాటి నుండి సంస్థ లో పనిచేస్తూ మొదట బ్రాంచ్ అధ్యక్షులుగా,జిల్లా పిఆర్ఓగా, జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. సూర్యాపేట జిల్లాలో పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ధర్మాప్రచార సభ యొక్క ప్రతిష్ట ను ఇనుమడింప చేస్తున్నారు.అయన సేవలను గుర్తించిన జాతీయ అధ్యక్షులు, అయ్యప్ప దాస్, జాతీయ కార్యదర్శి బేతి తీర్మల్ రావు, టి వి పుల్లంరాజు,సిరిశెట్టి రాజేష్ గౌడ్ లు రాష్ట్ర కోశాధికారి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను అందరి సహకారంతో పనిచేసి సంస్థ అభివృద్ధి కీ పాటు పడుతమన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## వర్గీకరణ చేపట్టాకే ఫలితాలు ప్రకటించాలి'

**ఆమనగల్లు,విశాలభారతి:**
ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే పోటీ పరీక్షల ఫలితాలు ప్రకటించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తలకొండపల్లిలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ప్రభుత్వంలోని మాలల ఒత్తిడికి తలొగ్గి దళితులకు అన్యాయం చేయవద్దని కోరారు. శ్రీకాంత్, శ్రీను, రామచంద్రయ్య, కుమార్, యాదయ్య, సుధాకర్, రాజు,సంజీవ్ పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన మల్లారెడ్డిని సన్మానించిన రెడ్డి సంఘం నాయకులు

**విశాలభారతి,భీమదేవరపల్లి:**
మండలంలోని ముత్తారం గ్రామం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమ నాయకులు ఏనుగు మల్లారెడ్డికి ఘన సత్కారం చేశారు. మల్లారెడ్డి ఇటీవల సామా జిక సేవలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఢిల్లీ కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మల్లారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ విద్యావంతుల వేదిక, జేఏసీ నిర్మాణంలో పాలుపంచుకున్నారు.తెలంగాణ రాకముందే దశాబ్ద కాలం ముందు వీర తెలంగాణ పేరుతో పలు కార్యక్రమాలను నిర్వహించారు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ తాను పనిచేస్తున్న పాఠశాలలో ప్రారంభించాడు. సందర్భంగా మల్లారెడ్డికి డాక్టర్ పట్టా పొందడం పట్ల ఉత్తరం రెడ్డి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు ఎల్లారెడ్డి, ముత్యం రెడ్డి, ధర్మారెడ్డి, శంకర్ రెడ్డి, విజయ్ ప్రసాద్ రెడ్డి, వెంకట సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఏనుగు మధుకర్ రెడ్డి,.కరెంటు చొక్కారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాంపూర్ చొక్కారెడ్డి, ఊరడి జయపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కాశిరెడ్డి రామిరెడ్డి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## భగత్ సింగ్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలి

- ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ ప్రీమీయర్ లీగ్
- క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి

**విశాలభారతి, ఓయూ:**
భగత్ సింగ్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీల ఆధ్వర్యంలో ఓయూసి గ్రౌండ్ లో హైదరాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొ.నరేష్ రెడ్డి ,ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. కొండ నాగేశ్వర్ ,ప్రొ. రాజేష్ నాయక్ , ప్రొఫెసర్ డిప్లా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓయూ రిజిస్టర్ ప్రొ. నరేష్ రెడ్డి మాట్లాడుతూ. భగత్ సింగ్ లాంటి యువకిశోరాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని కోరారు. క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. భగత్ సింగ్ త్యాగం గొప్పదని, చెరసాలలు ఉద్యమాలను అపలేవని ఆ తెగువతో విద్యార్థి, యువత సమాజ అభివృద్ధి కోసం ఉద్యమించాలని సూచించారు. ఆనంతరం బ్యాటింగ్ చేసి క్రికెట్ మ్యాచ్ నుప్రారంభించారు.ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్.కొండ.నాగేశ్వర్ మాట్లాడుతూ. భగత్ సింగ్ జీవితం విద్యార్థులు చదవాలని,ఆయన స్ఫూర్తి తో పోరాటం చేయాలని అన్నారు.మతం,కులాలతో ప్రజలను విభజించే రాజకీయాలను యువత వ్యతిరేకించాలని అన్నారు. నార్త్ రాష్ట్రాలలో మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని భగత్ సింగ్ చరిత్ర వక్రీకరిస్తున్నారని అన్నారు. క్రీడలు ఒక వేదికగా ఉపయోగించుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న ఈ క్రీడలు జయప్రదం కావాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, టీ.నాగరాజు మాట్లాడుతూ. జీవితాన్ని ప్రేమిస్తా మరణాన్ని ప్రేమిస్తాన్నని తన జీవితాన్ని దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తి తో విద్యార్థులు పోరాటం చేయాలని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేఖంగా ఉద్యమించాలని అన్నారు.యువతను మత్తులో ఉంచాలని పాలకవర్గాలు అనుకుంటున్నాయని అన్నారు.విద్యలో వస్తున్న అసమనతలపై విద్యార్థులు ఉద్యమించలిసి ఉన్నదని అన్నారు .ఈ ప్రీమియర్ లీగ్ లో CITU హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గారు, SFI హైదరాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లెనిన్,అశోక్ రెడ్డి ,DYFI జిల్లా కార్యదర్శి జావేద్,CITU రాష్ట్ర యూనివర్సిటీస్ బాధ్యులు మహేందర్ SFI గర్ల్స్ కన్వీనర్ రమ్య,స్టాలిన్, పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
11.03.205
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## ఘనంగా ఏవిఎన్ ఇంజినీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవం

- నిరుపేదలైన విద్యార్థులకు విద్యను అందించాలన్నదే కళాశాల ముఖ్య ఉద్దేశ్యం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం,విశాలభారతి: ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఏవిఎన్ ఇంజినీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రుద్రసంధాన్ 2కె25 ఉత్సవాలని కళాశాల చైర్మన్ ,ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ప్రారంభించారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏవిఎన్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలు స్థాపించి 40 వసంతాలు పూర్తిచేసుకున్నాయని, ఈ ఇంజనీరింగ్ కళాశాల తన పేరు మీదనే ఏర్పాటును చేసి 15 సంవత్సరాలు పూర్తి అయ్యి భావి భారత పౌరులని తయారు చేయటం ఎంతో గర్వంగా వుందని తెలిపారు.కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. ఫీజుల ఒత్తిడి లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధన జరుగుతోందని, నిరుపేదలైన విద్యార్థులకు విద్యను అందించే ఉద్దేశ్యంతో కళాశాలను ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నవీన్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ డా.నాగేశ్వర రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ డా.అబ్దుల్ నబి , ఏ.ఓ డా. సుధీర్ రెడ్డి, కార్యక్రమ కన్వీనర్ రేవతి , శ్రీనివాసు , రాజశేఖర్ రెడ్డి , వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## సదువుల సరస్వతి సావిత్రిభాయి పూలే కు ఘన నివాళులు

విశాలభారతి,భీమదేవరపల్లి : భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సదువుల సరస్వతి సావిత్రిబాయి పూలే 128 వ, వర్ధంతి వేడుకలు ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, భారత దేశంలోని మహిళలందరూ కూడా విద్యాభివృద్ధి ద్వారానే అభివృద్ధి చెందుతారని విశ్వసించి, స్త్రీ విద్యకై నిర్విరామంగా కృషి చేశారని తెలిపారు. భర్త జ్యోతిభా పూలే సహకారంతో మహిళల కొరకు ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికై కృషిచేసిన సావిత్రిబాయి పూలేకు ప్రజలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, డ్యాగల సారయ్య, అప్పని బిక్షపతి, మాడుగుల అశోక్, కూన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





పటాన్ చెరు,విశాలభారతి విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకు నేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిట్కుల్ లోని ఎంఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు.ఆ మహనీయురాలి జయంతిని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజాప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 62 ఫిర్యాదులు
- వివరాలు తెలిపిన జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

ఇబ్రహీంపట్నం,విశాలభారతి: రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు అందాయనీ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి సంగీతకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 29, ఇతర శాఖల నుండి 33 , మొత్తం 62 దరఖస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రి పూలె ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

- బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి

సికింద్రాబాద్, విశాలభారతి: మహిళా అభ్యుత వాది, సంఘ సంస్కర్త ప్రజా సేవకురాలు మొదటి మహిళ విద్యావేత్త సావిత్రి జ్యోతిబాపూలే వర్ధంతిని సికింద్రాబాద్ లోగా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి డివిజన్లోని చిలకలగూడ లో నాయకులు, మధురానగర్ కాలనీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సావిత్రి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ ముందడుగు వేయాలని, తద్వారా సమాజంలో మహిళా పాత్రను అత్యున్నతమైన స్థానములు నిలపాలని, వారి కాళ్ళ మీద నిలబడి ప్రజలందరూ మహిళలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఆనందంగా గడపాలని ప్రజా జీవితంలో పాలుపంచుకోవాలని బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, రవి ప్రసాద్ గౌడ్, వెంకటేష్ గౌడ్,కనకట్ల హరి, అనిత, మేకలకీర్తి హర్ష కిరణ్,లక్ష్మి పద్మజ,, ముత్తు మంజుల,డివిజన్ అధ్యక్షులు నరేష్, ఆదర్శ కుమార్, అంబాల రాజేశ్వరరావు, యుద్ధ వీర్, హనుమంతు, సరోజ, శ్రీదేవి, యాదక్క తదితరులు పాల్గొన్నారు.



## రానున్న రోజుల్లో హయత్ నగర్ డివిజన్ మరింత అభివృద్ధి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,

పెద్ద అంబర్ పేట్,విశాలభారతి: హయత్ నగర్ డివిజన్ అయ్యప్ప కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, నూతన విద్యుత్ దీపాలను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి పరచడం తన యొక్క బాధ్యతని జీహెచ్ యంసిలో నిధుల కొరత వల్ల దాదాపు సంవత్సర కాలంగా ఒక్క స్ట్రీట్ లైట్ కూడా ఇవ్వలేదని, అందుమూలాన అభివృద్ధిలో కూడా కొంత ఆలస్యం జరుగుతుందని కాలనీవాసులకు వివరించారు. రానున్న రోజుల్లో హయత్ నగర్ డివిజన్ మరింత అభివృద్ధి పరిచేల కృషి చేస్తానని వారు కాలనీవాసులకి హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి ఒక్క కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నేరాలు అదుపులోకి వస్తాయని, ఒకవేళ ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగినప్పటికీ సీసీ కెమెరా ద్వారా వెంటనే సమాచారం సేకరించవచ్చని, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీస్ సిబ్బందితో సమానమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వినర్ బండారి భాస్కర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప , డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , కాలనీ అధ్యక్షులు సూధం కేశవులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చిన్న ముని శ్రీనివాస్ , చెన్న మౌని కుమార్ , భీమయ్య కెవిఎన్ రెడ్డి , రాజశేఖర్ , భవాని గుప్తా , బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి , నాయకులు వస్పరి వెంకటేష్ , జనార్ధన్ , గుడాల సంతోష్ , శక్తి సింగ్, సురేష్ , బాలు , ఇతర నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## హస్మత్ పేట్‌లో బండి రమేష్ విస్తృత పర్యటన

కూకట్ పల్లి,విశాలభారతి: కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో హస్మత్ పేట్ లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు ఆయన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై ప్రస్తావించి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటిని పరిష్కరించాలని సూచించారు. ముందుగా డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ 1లో ఉన్న 108 ఎకరాల ప్రభుత్వ స్థలానికిగాను ప్రస్తుతం కేవలం రెండు ఎకరాలు మాత్రమే ఉందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై వెంటనే ఎమ్మార్వో ఆర్డీవోలతో రమేష్ మాట్లాడారు. కబ్జాకు గురైన స్థలం ఎవరి చేతిలోకి పోయిందో సర్వే చేసి తేల్చాల్సిందిగా సూచించారు.మిగిలిన స్థలంలో స్థానిక ప్రజల అవసరాల మేరకు కమ్యూనిహాలు ఇతర అవసరాల కోసం కేటాయించాలని తెలిపారు. వడ్డెర బస్తి స్మశాన వాటికలో కనీస అవసరాలు అయిన బోరు స్నానాలగది ఏర్పాటు చేయాలని సంబంధిత ఈఈకి ఆదేశించారు.అనంతర అంజయ్య నగర్ లో ఖాళీగా ఉన్న 2వేల గజాల స్థలం కబ్జా కాకుండా కాంపౌండ్ వాల్ కట్టడం జరుగుతుందని ఆంజనేయ నగర్ లో సర్వేనెంబర్ 57 లో ఉన్న స్థలంలో యాదవ సోదరులకు మల్లన్న దేవాలయం నిర్మించాలని స్థానికులు కోరారు.ఆయా సమస్యల పరిష్కారం కోసం రమేష్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, మల్లికార్జున యాదవ్, రాజేందర్, అస్లాం,అంజాద్,లక్ష్మయ్య విజయలక్ష్మి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.







# ఆపదలో ఆదుకునే దేవుడు వీరభద్రుడు

- చూడ చక్కని ఆధ్యాత్మిక క్షేత్రంగా బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- బొంతపల్లి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం

పటాన్ చెరు,విశాలభారతి: తనను నమ్ముకున్న భక్తులకు ఆపదలో ఆదుకునే దేవుడు బొంతపల్లి వీరభద్ర స్వామి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి టీజీఐఐసి చైర్మన్, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డితో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో చూడ చక్కని ఆధ్యాత్మిక క్షేత్రం బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం అన్నారు. ఇక్కడ భక్తులు ఏదైనా కోరికలు కోరుకుంటే స్వామి వారి అనుగ్రహంతో వెంటనే వారి కోరికలు ఫలిస్తాయని ప్రజలు నమ్ముతారని తెలిపారు. అంతటి మహత్తు గల దేవాలయ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దేవాలయ కమిటీకి తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అందరం కలిసికట్టుగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధిలో పాలుపంచుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, వడ్డే కృష్ణ, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, నాయకులు చంద్రారెడ్డి, తిరుమలవాస్, గారెల మల్లేష్, తుడుమ్ శ్రీనివాస్, భిక్షపతి రెడ్డి, అలెటి శ్రీనివాస్, నర్సింలు, వీరేష్, నాగరాజు, సుంకరబోయిన మహేష్, భిక్షపతి, గుడి డైరెక్టర్లు, పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
11.03.205
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# అద్దంకి దయాకర్ శుభాకాంక్షలు తెలిపిన కొప్పిశెట్టి దినేష్ కుమర్

**కూకట్ పల్లి విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో అద్దంకి దయాకర్ ను ఎమ్మెల్సీగా అధిష్టానం నియమించడంతో గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం అక్కడినుంచి నామినేషన్ వేసేందుకు అభిమానులు కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేశారు. నామినేషన్ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ కుప్పిశెట్టి దినేష్ కుమార్, గంట శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని అద్దంకి దయాకర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మిలియన్ మార్చ్ డే విజయవంతం

- గన్ పార్క్ వద్ద అమర వీరులకు నివాళులు
- మేధావులు ప్రజాసంఘాలు, పార్టీలు, ఉద్యమనాయకులు

**సికింద్రాబాద్,విశాలభారతి:**

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మిలియన్ మార్చ్ డే విజయవంతం అయ్యింది. జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి,సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి లు గ్రేట్ మిలియన్ మార్చ్ డే కి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు,మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున హైదరాబాద్ లోని గన్ పార్క్ కు తరలి వచ్చి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ కోదండరాం, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, బీవరీస్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, విమలక్క, అడ్వకేట్ జేఏసీ రాజేందర్ రెడ్డి,న్యూ డెమోక్రసి గోవర్ధన్, పి ఓ డబ్ల్యూ సంధ్యక్క, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, కత్తి వెంకటస్వామి,చెరుకు సుధాకర్, కోతి మాధవి రెడ్డి, అడ్వకేట్ జేఏసీ రాజేందర్ రెడ్డి, చీమ శ్రీనివాస్, మోహన్ బైరాగి,మురళిధర్ దేశ్ పాండే, షోయబ్ ఉల్లా, కరుణాకర్ రెడ్డి, మార్వాడి సుదర్శన్, కంచర్ల బద్రి, డోలక్ యాదగిరి, యాదగిరి, బత్తుల సోమయ్య, బోగే పద్మ, కప్పర ప్రసాద్, బోయపల్లి రంగా రెడ్డి, బండి రమేష్, బండకింది సింగరాయ గౌడ్, కే రాజేంద్ర ప్రసాద్, అంజలి కుమారి, లక్ష్మి కాంతమ్మ, సుజ్జి, స్వరూప రాణి, కవిత,పిడమర్తి లింగయ్య, సైదులు, సుల్తానా, గుండా యాదగిరి, నాచాం శంకర్, తదితర ఉద్యమనాయకులు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమానికి కీలక భూమిక అయిన మిలియన్ మార్చ్ డే ను గుర్తు చేసుకోవడం చారిత్రక అవసరం అని, 2011 మార్చి 10 న తెలంగాణ ఆకాంక్షను ఎలిగెత్తి చాటిన రోజు అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ట్యాంకుబండు కు లారీలు, తూటాలను లెక్కచేయకుండా లక్షలాది మంది హైదరాబాదు నగర నడిబడ్డైన ట్యాంక్ బండ్ కు చేరుకొని ఉద్యమ స్ఫూర్తిని నింపిన రోజని చెప్పారు. దాదాపు లక్ష మందిని పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు,ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని తెలిపారు.

# నిధులు మంజూరు చేయండి

- కమిషనర్ కి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వినతి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం డివిజన్లోని వివిధ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణ నిధుల కోసం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర్ శివారు లో ఉండడం వల్ల కాలక్రమమైన నిత్యం అనేకమైన నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, శివారు కాలనీలో ప్రజలు కనీస మౌనిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది, కార్పొరేటర్ తో పాటు ఆర్ టి సి మజ్దూర్ కాలనీ అధ్యక్షులు బీజేపీ సీనియర్ నాయకులు సూర్య నాయక్ తోపాటు కమిషనర్ ని కలవడం జరిగింది తెలిపారు.

# సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులు

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**



విద్యా జ్యోతి భారత దేశ ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా మన్సురాబాద్ సహారా వద్ద సావిత్రిబాయి పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, పవన్ సాయి హాస్పిటల్ ఎండి శ్రీనివాస్ గౌడ్, బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే యువజన సంఘం సభ్యులు మేడిగ శ్రీధర్, శనిగరపు స్వామి, చామకూర రాజు, కె వి గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, నకరికంటి శ్రీనివాస్, నేరడ సైదులు, బొంగు వెంకటేష్ గౌడ్, సోమేశ్ కుమార్, తదితరులున్నారు.

# అంగన్వాడి వర్కర్లకు ఆటల పోటీలు

**బాల్కొండ,విశాలభారతి;**



అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఐ.సి.డి.యస్ భీమ్గల్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడి టీచర్ల కు,అంగన్వాడి ఆయాలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని సిడిపిఓ స్వర్ణలత తెలిపారు.రంగోలి, కబడ్డీ,పరుగుపందెం,లేమెన్ స్పూన్,నిడిల్ అండ్ త్రెడ్, మ్యూజికల్ చైర్ లాంటి ఆటలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వర్ణలత,సూపర్ వైజర్ లు, పిఈటిలు,అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.







# ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- కాంగ్రెస్ పటాన్ చెరు ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్
- బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం
- ఆలయంలో కాటా దంపతుల ప్రత్యేక పూజలు
- నూతన కమిటీ సభ్యులకు సన్మానం
- హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

నూతన కార్యవర్గం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బొంతపల్లిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి హాజరయ్యారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, భక్తుల సేవలో అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి డైరెక్టర్లు యాదగిరి గౌడ్, వీర స్వామి, పోతురాజు ఆశ, గడ్డం జంగారెడ్డి, ఎం.శ్రీనివాస్ గౌడ్, భజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు, పూజారి కృష్ణ, ఎం.వీర మల్లేష్, జి.కోటేశ్వర్ గౌడ్, బి.భాస్కర్ గౌడ్, యు.అశోక్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ నూతన కార్యవర్గాన్ని కాట శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేసి, ఘనంగా సన్మానించారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మేడిపల్లి, విశాలభారతి:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లోని మల్లయ్య నగర్ కాలనీలో అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో 50 మంది పాల్గొని ఆటపోటీలు అడారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో పురుషాధిక్య సమాజపు సంకెళ్లను తెంచి తొలి అడుగు వేసిన మహిళ యొక్క పాత్ర ఎంతో విశిష్టమైనదని తెలిపారు.భారత స్త్రీ ప్రపంచ స్త్రీలందరికీ ఆదర్శవాదిగా నిలుస్తోందన్నారు రాజకీయ వేత్తలుగా,శాసనకర్తలుగా, శాస్త్రవేత్తలుగా, విమాన చోదకులుగా,అంతరిక్షంలో,వ్యోమగాములుగా,న్యాయవాదులుగా,వైద్యులుగా అన్ని రంగాల్లో స్త్రీలు ముందడుగు వేస్తున్నారని కోనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- బాలానగర్ సీఐ నర్సింహా రాజు

**కూకట్ పల్లి, విశాలభారతి:**



నేరాల నియంత్రణకే సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. సోమవారం పోలీస్స్టేషన్ పరిధిలోని మస్జీద్ఏమహమ్మదీయ, గౌతమ్ నగర్ లోమ్ ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాల తోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ను మస్జీద్ ఆవరణలో ఎస్ఐ రాంనారాయణ్ తోకలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు చేసేవాళ్లు కూడా భయపడుతారన్నారు.ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన మస్జీద్ ఏమహమ్మదీయ పేదలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ పెద్దలు మాకసూద్, సయ్యద్ గౌస్, అజ్మీర్, ముజీబ్, అజీమ్, నజీర్ ఖాన్, కైసర్, ఫిరోజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన మిలియన్ మార్చ్

- మిలియన్ మార్చ్ డే ను అధికారికంగా గుర్తించాలి

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మిలియన్ మార్చ్ తెలంగాణ ఉద్యమ కాలంలో 2011 మార్చి 10 ఉద్యమకారులకు, ప్రజలకు మానసిక స్థైర్యాన్ని ఇచ్చింది. తెలంగాణా జేఏసి మిలియన్ మార్చ్ కు పిలుపునిచ్చింది. నేటితో 14 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో భీమదేవరపల్లి మండల జేఏసీ నేతలు నాటి సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని, నిర్భంధాలకు ఎదురొడ్డి, అరెస్టులను ఎదురించి, లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ట్యాంక్ బండ్పై గర్జించిన మార్చి 10 రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డ్యాగల సారయ్య మాట్లాడుతూ, ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన ప్రజా విప్లవమే మిలియన్ మార్చ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, ఎదులాపురం తిరుపతి, ఉమామహేశ్వర్, అప్పని బిక్షపతి, బేరే యాదగిరి, తాడూరి చిరంజీవి, కూన యాదగిరి, మాట్ల వెంకటస్వామి, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట,విశాలభారతి:**




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేటలోని మల్లు వెంకట్ నరసింహ రెడ్డి భవన్ లో సిపిఎం పార్టీ త్రీ టౌన్ కమిటీ సభ్యులు మందడీ రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సూర్యాపేట రూరల్, త్రీ టౌన్ ఉమ్మడి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ విషయంలో సాంకేతిక కారణాలు సాకుగా చూపి సగం మంది రైతులకు మాఫీ కాని పరిస్థితి రైతు భరోసా ఎకరానికి 15,000 ఇస్తామని 12,000 కుదించి నేటికీ రెండు ఎకరాల వరకు కూడా పూర్తిగా ఇవ్వలేక పోయిందన్నారు. గ్రామాల్లో నేటికీ రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇండ్లు లేక నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మినా నేటికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వకపోవడం దారుణం అని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం మినహా మిగతా సంక్షేమ పథకాలు ఏవి అమలు కావడం కాలేదన్నారు. పై సమస్యలు పరిష్కారం కొరకు సిపిఎం పోరుబాట కార్యక్రమం ఈనెల 11 నుండి నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అందరు పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకన పోయిన శేఖర్,సిపిఎం 3 టౌన్ కార్యదర్శి చిట్లంకి యాదగిరి మండల కమిటీ సభ్యులు పందిరిసత్యనారాయణ రెడ్డి, చెరుకు సత్యం, తీగల లింగయ్య, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి,రెడ్డి మోహన్ రెడ్డి,మేకన బోయిన సైదమ్మ, పల్సబిక్షం,నోముల ధనమూర్తి, నెమ్మాదిలాజరు, మారం చంద్ర రెడ్డి,ఉయ్యాల పారిజాత పాల్గొన్నారు.

# cinema updates




ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాపై అంచనాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఏప్రిల్‌లో విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడ్డా కూడా అంచనాలు మాత్రం తగ్గడం లేదు. అంచనాలు పెంచడం కోసం, వీఎఫ్ఎక్స్ వర్క్‌ను మరింతగా క్వాలిటీగా తీసుకు రావడం కోసం దర్శకుడు మారుతి టైం తీసుకుంటున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం పక్కన పెడితే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న నిధి అగర్వాల్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాజాసాబ్ సినిమాపై అంచనాలు పెంచుతూనే తన పాత్రను గురించి నిధి చెప్పుకొచ్చింది. తప్పకుండా ఇది ఒక మంచి సినిమాగా నిలుస్తుంది అనే నమ్మకంను ఆమె వ్యక్తం చేసింది.పాన్ ఇండియా రేంజ్‌లో రాజాసాబ్ సినిమాను విడుదల చేయబోతున్నారు. హిందీలో భూషన్ కుమార్ భారీగా విడుదల చేసేందుకు గాను సిద్ధంగా ఉన్నారని సమాచారం అందుతోంది. ఈ హర్రర్ కామెడీ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదటగా మాళవిక మోహనన్ పాత్ర గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. తాజాగా ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ చేసిన వ్యాఖ్యలతో అంచనాలు అటువైపు షిఫ్ట్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ మాట్లాడుతూ... అంతా భావిస్తున్నట్లుగానే ఇది ఒక మంచి హర్రర్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ఆసక్తికర సన్నివేశాలతో సాగుతుంది అని చెప్పుకొచ్చింది.నిధి ఇంకా మాట్లాడుతూ... రాజా సాబ్ సెట్ అద్భుతంగా ఉంటుంది. నేను ఇప్పటి వరకు ఇలాంటి ఒక అహ్లాదకరమైన వాతావరణం ఉన్న సెట్‌ను చూడలేదు. ప్రభాస్ గారితో వర్క్ చేయడం అనేది జీవితం మొత్తానికి సరిపోయే అనుభవాలను, అనుభూతిని ఇస్తుంది. ఆయన ఒక అద్భుతమైన వ్యక్తి. ఆయన చాలా స్వీట్ పర్సన్ అని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో తాను దెయ్యంగా కనిపించబోతున్నట్లు కొందరు భావిస్తున్నారు. తాను ఈ సినిమాలో దెయ్యం గా కనిపించబోవడం లేదు. అయితే తన పాత్ర కాస్త భయంకరంగా మాత్రం ఉంటుందని, తన పాత్ర సినిమాను చూసే ప్రేక్షకులను భయపెడుతుందని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. గ్లామర్ పాత్రకు భిన్నంగా ఉండటంతో పాటు ప్రభాస్ మార్క్ సినిమా ఇది కావడంతో అందుకు తగ్గట్లుగానే డీసెంట్‌గా ఉంటుంది అంటూ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. నిధి అగర్వాల్ మరో వైపు పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరి హర వీరమల్లు సినిమాలోనూ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ పోస్టర్‌లో నిధి అగర్వాల్ చాలా అందంగా కనిపించింది అంటూ కామెంట్స్ వచ్చాయి. అయితే రాజాసాబ్ సినిమాలోని నిధి అగర్వాల్ లుక్ మాత్రం ఇంకా రివీల్ కాలేదు. త్వరలోనే రాజాసాబ్ తన హీరోయిన్స్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తాడేమో చూడాలి. ఈ రెండు సినిమాలు కాకుండా తమిళ్ స్టార్ హీరో సూర్యతో నిధి అగర్వాల్ నటించబోతుంది అనే వార్తలు వస్తున్నాయి.

## రొమాంటిక్ ట్రాక్ లో

మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'కన్నప్ప' నుండి మరో లిరికల్ వీడియో సాంగ్ విడుదలైంది. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ మైథలాజికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ సినిమా ఏప్రిల్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సినిమాలో మోహన్ బాబు, మోహన్‌లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, శరత్‌కుమార్ వంటి స్టార్ క్యాస్ట్ ప్రత్యేక పాత్రల్లో నటిస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలున్నాయి. తాజాగా విడుదలైన లవ్ లిరికల్ వీడియో "సగమై చేరి సగమై.." ప్రేమ, భావోద్వేగాలతో నిండిన పాటగా సాగింది. స్టీఫెన్ దేవసీ సంగీతం అందించగా, రేవంత్, హరిచరన్, చిన్మయి, సాహితి, షాన్, నజీమ్ అర్షద్ వంటి గాయకులు ఈ పాటను భాషలకు తగ్గట్టుగా ఆలపించారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలైన ఈ పాటలో హీరోహీరోయిన్ మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రభుదేవా - బృంద మాస్టర్ కలిసి ఈ పాటకు కొరియోగ్రఫీ అందించగా, లొకేషన్స్ కూడా అందంగా కుదిరాయి. పాట విజువల్స్ పరంగా చూస్తే.. ప్రకృతి సోయగాలతో కూడిన లొకేషన్లు ఆకట్టుకున్నాయి. మంచు విష్ణు, ప్రీతి ముకుందన్ జంట మీద చిత్రీకరించిన ఈ పాటలో నీటి మధ్య, అడవుల మధ్య రొమాంటిక్ ఎమోషన్లు ప్రధానంగా చూపించారు. ప్రీతి ముకుందన్ గ్లామర్ లుక్, నేచురల్ లొకేషన్స్ పాటకు ప్లస్ పాయింట్ అయితే, కంపోజిషన్ పరంగా చూసుకుంటే అదోకే ఓకే అనిపించే స్థాయిలో ఉంది. అయితే కన్నప్ప లాంటి సినిమాలో ఇలాంటి లవ్ రొమాంటిక్ సాంగ్ ఉంటుందని ఎవరు ఊహించలేదు. మేకర్స్ కన్నప్ప కథను సరికొత్తగా ప్రజెంట్ చేయనున్నట్లు తెలుస్తోంది. విష్ణు, ప్రీతి ముకుందన్ మధ్య రొమాంటిక్ మూమెంట్స్ హైలైట్ అయ్యాయి. అలాగే మ్యూజిక్ పరంగా స్టీఫెన్ దేవసీ మంచి బాణీలను ఇచ్చారు. పూర్తిగా మైథలాజికల్ టచ్‌తో రొమాన్స్ మిక్స్ చేసినట్లు కనిపిస్తోంది. ఇక బిగ్ స్క్రీన్‌పై ఎంత వరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.





సినిమా ఇండస్ట్రీలో ఒక్క హిట్ హీరో కెరియర్‌ను పూర్తిగా మలుపుతిప్పగలదు. అందుకు ఉదాహరణగా కిరణ్ అబ్బవరం పేరు చెప్పుకోవచ్చు. 'క' సినిమాతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన కిరణ్, బాక్సాఫీస్ వద్ద తన మార్కెట్ స్థాయిని కూడా పెంచుకున్నాడు. ఇక ఇప్పుడు తన కొత్త చిత్రం 'దిల్‌రూబా' విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. ఇప్పటికే ట్రైలర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. అయితే, ఈ మూవీపై కిరణ్ అబ్బవరం ఫుల్ కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల సినిమాకు సంబంధించిన ఓ ప్రత్యేక స్క్రీనింగ్ వల్ల అతని కాన్ఫిడెన్స్ పై ఓ క్లారిటీ వచ్చిందని చర్చించుకుంటున్నారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన ఈ స్క్రీనింగ్‌లో కిరణ్ అబ్బవరం సహా చిత్రబృందం మొత్తం సినిమా చూసి ఎగ్జైట్ అయ్యారట. సినిమా చూసిన తర్వాత కిరణ్ పూర్తి ఉత్సాహంగా కనిపించాడని సమాచారం. ముఖ్యంగా సినిమా మేకింగ్, కథన శైలి, ఎమోషనల్ ఎలిమెంట్స్ అన్నీ కలిపి బాగా కిక్కిచ్చినట్లు అతను తన సన్నిహితులకు చెప్పినట్లు టాక్. ఒకవేళ కథ నచ్చకపోతే తాను ఎప్పుడూ ఇలా హైప్లో ఉండడు అని కూడా చెప్పకున్నాడట. ఇదే కాకుండా, సినిమా మ్యూజిక్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించుకున్న కిరణ్ హ్యాపీగా ఫీల్ అయినట్లు తెలుస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు సామ్ సీఎస్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా, ఆయన కంపోజ్ చేసిన బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా సినిమాకు మెయిన్ హైలైట్ అవుతుందని కిరణ్ అభిప్రాయపడ్డాడు. ఇకపోతే ఈ చిత్రంలోని కథ చాలా డిఫరెంట్‌గా ఉంటుందని సమాచారం. లవ్ స్టోరీకి మాస్ ఎలిమెంట్స్, యాక్షన్ మిక్స్ చేసి ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చేలా సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా కిరణ్ అబ్బవరం క్యారెక్టర్ మాస్ అండ్ రొమాన్స్ మిక్స్‌గా ఉండేలా డిజైన్ చేసినట్లు ట్రైలర్ తో క్లారిటీ వచ్చేసింది. లవ్, బ్రేకప్, వయలెన్స్ అన్నీ మిక్స్ చేసి చూపించడంతో ఈ సినిమా డిఫరెంట్‌గా ఉంటుందనిపిస్తోంది. ఇప్పటికే హైప్ బాగానే ఉన్న ఈ సినిమాకు, కిరణ్ అబ్బవరం స్క్రీనింగ్ తర్వాత చూపిస్తున్న కాన్ఫిడెన్స్ మరింత బలాన్ని చేకూర్చింది. సినిమా ఎలా వచ్చిందనే దానికంటే, హీరోకు సినిమా మీద ఉన్న నమ్మకమే జనాల్లో ఆసక్తిని పెంచే అంశం. కిరణ్ నమ్మకంతో ఉన్నాడు అంటే, తప్పకుండా మరో హిట్ అందుకున్నాడని ఫిల్మ్ సర్కిల్స్‌లో చెప్పకుంటున్నారు. మొత్తానికి, 'దిల్‌రూబా' సినిమాకు ప్రత్యేక స్క్రీనింగ్ తరువాత హైప్ మరో లెవెల్‌కి వెళ్లిపోయింది. మార్చి 14న హోళీ సందర్భంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమా, నిజంగా కిరణ్ అబ్బవరానికి మరో హిట్‌ని అందించగలదా? లేదా అనేది చూడాలి. అలాగే థియేట్రికల్ ఎఫెక్ట్ ఎలా ఉంటుందో ప్రేక్షకులే తేల్చాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.